Crime Mirror
QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

హైదరాబాద్
14-11-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 3

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


సీఎం రేవంత్‌రెడ్డి తుగ్లక్ విధానాల వల్ల రాష్ట్రంలో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి.. సీఎం రేవంత్ కుటుంబ సభ్యులపై వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ విధానాల వలనే లగచర్ల ఘటన జరిగిందన్నారు.

# సీఎం రేవంత్‌ది తుగ్లక్ పాలన

రేవంత్ భరత్ పట్టడం ఖాయం

వారి అల్లుళ్ల ప్రయోజనాల కోసం ఫార్మా విలేజ్‌లు

ఫార్మాలా వన్ గురించి కనీస నాలెడ్జ్ కూడా లేదు

రేవంత్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): సీఎం రేవంత్‌రెడ్డి తుగ్లక్ విధానాల వల్ల రాష్ట్రంలో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి.. సీఎం రేవంత్ కుటుంబ సభ్యులపై వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ విధానాల వలనే లగచర్ల ఘటన జరిగిందన్నారు. కొడంగల్ నుంచే సీఎం రేవంత్ రెడ్డి భరతం



2లో


## కాంగ్రెస్ కుంభకోణాలను బయటపెట్టడానికికే ఢిల్లీకి వెళ్లా

కొడంగల్‌లో ప్రజల తిరుగుబాటు మొదలైంది

రైతుల సమస్య కూడా పరిష్కరించని సంస్కారం కాంగ్రెస్‌ది

9 నెలలుగా రైతులు ఆందోళన చేస్తున్నా సీఎంకు కలిసే తీరక లేదా..?

తెలంగాణ భవన్ ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి కేటీఆర్



## దేశంలో ఇక బుల్డోజర్ న్యాయం చెల్లదు

జడ్జిలా వ్యవహరించే అధికారం లేదు

ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందకే వస్తుంది

నిందితులు అయినంత మాత్రాన ఇళ్లు కూల్చేస్తారా

రాష్ట్రాల బుల్డోజర్ న్యాయంపై సుప్రీం ఆగ్రహం

చర్యలు తీసుకునే అధికారులపై పెనాల్టీ

ఆక్రమణదారులకు తీర్పు వర్తించదు

సుప్రీం ధర్మాసనం కీలక తీర్పు...

బుల్డోజర్ల న్యాయంపై సుప్రీంకోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎగ్జిక్యూటివ్ అధికారులు న్యాయ ప్రక్రియను తమ చేతుల్లోకి తీసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది. నిందితులను దోషిగా చిత్రీకరించలేమని, దాని ఆధారంగా వాళ్ల ప్రాపర్టీలను నాశనం చేయడం సరికాదని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది.

న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్): బుల్డోజర్ల న్యాయంపై సుప్రీంకోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎగ్జిక్యూటివ్ అధికారులు న్యాయ ప్రక్రియను తమ చేతుల్లోకి తీసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది. నిందితులను దోషిగా చిత్రీకరించలేమని, దాని ఆధారంగా వాళ్ల ప్రాపర్టీలను నాశనం

- మిగతా 2వ పేజీలో

# వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్

కుట్రలు చేసిన బిఆర్ఎస్‌ను వదిలేది లేదు

ఎవరున్నా కఠినంగా శిక్షించి తీరుతాం





వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా పలువురిని అరెస్ట్ చేయగా, పట్నంకు 14 రోజుల రిమాండ్ విధించింది.

దాడులతో రాష్ట్రాన్ని అప్రతిష్ట చేసే యత్నం

దాడిని కెసిఆర్ ఎందుకు ఖండించడం లేదు

దాడులు చేస్తే మిన్నకుంటామనుకుంటే మూర్ఖత్వమే

రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బిఆర్ఎస్‌కు ఇష్టం లేదు

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పరిశ్రమాలు రావాల్సిందే

వేర్వేరుగా ఘాటుగా హెచ్చరించిన భట్టి,కోమటిరెడ్డి, పొంగులేటి

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా పలువురిని అరెస్ట్ చేయగా, పట్నంకు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ క్రమంలో లగచర్ల గ్రామంలో జరిగిన ఘటనపై దర్యాప్తు వేగవంతం చేసింది. బిఆర్ఎస్‌ను వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రులు హెచ్చరించారు. ఇప్పటికే ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు ఘాటు హెచ్చరికలు చేశారు. తాజాగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, పొంగులేటిలు ఘాటుగా స్పందించారు. వేర్వేరుగా మాట్లాడుతూ బిఆర్ఎస్ కుట్రలను ఛేదిస్తామని అన్నారు.

- మిగతా 2వ పేజీలో



## సీనియర్ ఎన్టీఆర్ కంటే చంద్రబాబే గొప్ప నటుడు

పదవి కోసం ఎంతటికైనా తెగిస్తాడు

గతంలో ప్రభుత్వాన్ని కూల్చటానికి ఎన్నో కుట్రలు చేశాడు

మిగతా 2లో





## 21, 22 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన

అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఈ నెల 21, 22 తేదీల్లో రెండు రోజులపాటు నగరంలో

## జార్ఖండ్‌లో తొలిదశ ఎన్నికలు పూర్తి

మధ్యాహ్నం 3 వరకు 59.28 శాతం పోలింగ్

జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల తొలిదశ పోలింగ్ ప్రశాంతంగా సాగింతోంది. మధ్యాహ్నం 3 గంటల సమయానికి 59.28 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. ఇసి సమాచారం ప్రకారం.. సరాయికేలా-ఖర్సావాలో అత్యధికంగా 66.38 శాతం పోలింగ్‌తో ముందంజలో ఉండగా, లోహార్‌దాగా, సిమ్‌డేగా నియోజకవర్గాలు వరుసగా 65.99శాతం, 64.31శాతాలలో రెండవ స్థానంలో కొనసాగుతున్నాయి.



రాంచీ,(క్రైమ్ మిర్రర్): జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల తొలిదశ పోలింగ్ ప్రశాంతంగా సాగింతోంది. మధ్యాహ్నం 3 గంటల సమయానికి 59.28 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. ఇసి సమాచారం ప్రకారం.. సరాయికేలా-ఖర్సావాలో అత్యధికంగా 66.38 శాతం పోలింగ్‌తో ముందంజలో

మిగతా 2లో



## మరోమారు మోడీ విదేశీ పర్యటన

17 ఏళ్ల తరవాత తొలిసారిగా నైజీరియాకు ప్రధాని

16 నుంచి 21 వరకు వివిధ దేశాల్లో మోడీ పర్యటనలు

న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్): భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు ఖండాల్లో మూడు దేశాలు పర్యటించనున్నారు. నవంబర్ 16 నుంచి 21 వరకు ఆయన ఆఫ్రికా ఖండంలోని నైజీరియాతో పాటు దక్షిణ అమెరికా ఖండంలోని బ్రెజిల్, గయానా దేశాలను సందర్శించనున్నారు.

2లో

## కోచింగ్ సెంటర్ల అతిప్రచారానికి అడ్డుకట్ట

వందకువందశాతం ఫలితాల ప్రకటనలకు చెక్

ఎవరివో ఫోటోలు పెట్టి తమ ర్యాంకర్లు అంటే కుదరదు

ఇష్టం వచ్చినట్లు ప్రకటనలు ఇస్తే అంతే సంగతలు

తాజాగా మార్గదర్శకాలు జారీ చేసిన కేంద్రం

వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థులకు శిక్షణనిచ్చే కోచింగ్ సెంటర్లు తప్పుడు ప్రకటనలు చేయకుంటా కేంద్రం ఆంక్షలు విధించింది. గతంలో ర్యాంకులు సాధించిన వారి ఫోటోలను కూడా పెట్టి ప్రకటనలు ఇవ్వరాదని హెచ్చరించింది. కోచింగ్ కేంద్రాలు చేసే 100 శాతం జాబ్ గ్యారెంటీ, 100 శాతం సెలెక్షన్ వంటి తప్పుడు ప్రకటనలను నియంత్రించేందుకు కేంద్రం నూతన మార్గదర్శకాలు జారీ చేసింది. కోచింగ్ సెంటర్ల అతి ప్రచారాలకు అడ్డుకట్ట వేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్): వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థులకు శిక్షణనిచ్చే కోచింగ్ సెంటర్లు తప్పుడు ప్రకటనలు చేయకుంటా కేంద్రం ఆంక్షలు విధించింది. గతంలో ర్యాంకులు సాధించిన వారి ఫోటోలను కూడా పెట్టి ప్రకటనలు ఇవ్వరాదని హెచ్చరించింది. కోచింగ్ కేంద్రాలు చేసే 100 శాతం జాబ్ గ్యారెంటీ, 100 శాతం సెలెక్షన్ వంటి తప్పుడు ప్రకటనలను నియంత్రించేందుకు కేంద్రం నూతన మార్గదర్శకాలు జారీ చేసింది.





## సీనియర్ ఎన్టీఆర్ కంటే చంద్రబాబే గొప్ప నటుడు

అమరావతి, నవంబర్ 13 (ఆర్ఎన్ఎ) : సీనియర్ ఎన్టీఆర్ కంటే చంద్రబాబే గొప్ప నటుడని, పదవి కోసం ఎంతటికైనా దిగజారుతాడని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. జగన్ ప్రభుత్వం ఫెయిల్ కావాలని ఎన్నికలకు రెండు సంవత్సరాల ముందు నుంచే అంతర్జాతీయ అంశంగా వైసీపీ పాలనపై చంద్రబాబు తప్పుడు ప్రచారం చేశారని వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ విషయంలో ఎన్టీఆర్ నటన కంటే చంద్రబాబు నటన మామూలుగా లేదని విమర్శించారు. తాడేపల్లి నివాసం నుంచి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ డ్రామా బడ్జెట్ అని వ్యాఖ్యనించారు. కూటమి ప్రభుత్వం మోసాలు, అబద్ధాలు బయటకు వస్తాయనే ఇంతకాలం బడ్జెట్ పెట్టలేదని విమర్శించారు. అంతేకాకుండా ఇచ్చిన హామీలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టే విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని, గవర్నర్ ప్రసంగంలోనూ అబద్ధాలు చెప్పించారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ పాలనపై చంద్రబాబు ఆర్గనైజ్డ్ క్రిమినల్స్‌లా దుష్ప్రచారం చేశారని విమర్శించారు. రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్లని, రూ. 12 లక్షల కోట్లని, రూ. 14 లక్షల కోట్లు అప్పులంటూ తప్పుడు ప్రచారం చేశారని దుయ్యబట్టారు. చివరకు రూ. 6 లక్షల 46 వేల కోట్లు చేసిందని బడ్జెట్‌లో పొందుపరచారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం కేవలం రూ. 3.13 లక్షల కోట్లు మాత్రమే అప్పు చేసిందని తెలిపారు. ఆర్థిక వ్యవస్థనూ వైసీపీ హయాంలో సక్రమంగా నిర్వహించామని వెల్లడించారు. చంద్రబాబు హయాంలో అప్పులు 19శాతం పెరిగితే మా హయాంలో 15శాతం అప్పులు పెరిగాయని వివరించారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించినందుకు మాకు అవార్డు ఇవ్వాలని, రెండు సంవత్సరాలు కోవిడ్ ఉన్నప్పటికీ చంద్రబాబు కన్న బెటర్ పాలన అందించామని పేర్కొన్నారు. 2014-19 వరకు చంద్రబాబు పాలనలో 42,183 కోట్లు బకాయి పెట్టిపోగా వైసీపీ వాటిని చెల్లించిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దోచుకోవడమే పనిగా పెట్టుకుందని వైఎస్ జగన్ ఆరోపించారు.

## సీఎం రేవంత్‌ది తుగ్లక్ పాలన

(మొదటి పేజీ తరువాయి)

పడుతామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిది అరెస్ట్ కాదు.. కిడ్నాప్ అంటూ వ్యాఖ్యలు చేశారు. సీఎం సొంత అల్లుడు సత్యనారాయణరెడ్డికి చెందిన ఫార్మా కంపెనీ కోసమే ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సీఎం అల్లుడు సత్యనారాయణరెడ్డి, అన్న శరత్‌ల ఫార్మా కంపెనీలను విస్తరించటం కోసం ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. తన ఏడు ఎకరాల భూమి పోతుందనే కలెక్టర్‌ను సురేష్ అడిగాడని.. సురేష్ అనే వ్యక్తి.. బరాబర్ బీఆర్ఎస్ నాయకుడే అని స్పష్టం చేశారు. “సీఎం రేవంత్ .. వాడో పిచ్చోడు.. ఫార్ములా వన్ ఈ రేసు గురించి ఆయనకేం తెలుసు. నిఘా వ్యవస్థ వైఫల్యం వలనే లగచర్ల ఘటన.. కలెక్టర్ గన్ మెన్లు ఎక్కడ. ప్రభుత్వ కుట్రకు పోలీస్ ఉన్నతాధికారుల బలికావద్దు. కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు సురేష్ పద్ధతిగా.. మర్యాదగా చెప్తే తప్పా. సొంత పార్టీ కార్యకర్తలతో మా నేతలు మాట్లాడితే తప్పా. సురేష్ మమల్ని కలవటం తప్పు అయితే.. రాహుల్ గాంధీ రోజూ తిట్టే అదానీని రేవంత్ కలవటం కూడా తప్పే. హైకోర్టులో పిటిషన్లు వేసి ప్రభుత్వం జడ్జిలను కూడా తప్పుదోవ పట్టిస్తుంది. ఇది ఇందిరమ్మ రాజ్యం కాదు.. ఇందిరా గాంధీ ఎమర్జన్సీ పాలన. రేవంత్ పిచ్చి నిర్ణయాల వలనే కొడంగల్ రగులుతోంది. కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్.. మహారాష్ట్రకు మూటలు మోస్తున్నాడు. రైతులు అక్రమ అరెస్ట్లు జరుగుతుంటే సీఎం ఎక్కడ. షోలాపూర్ చౌరాస్తాలో నిలబడినా.. రేవంత్‌ను ఎవరూ గుర్తుపట్టరు” అంటూ వ్యాఖ్యలు చేశారు. కనీసం సతీమణికి కూడా సమాచారం ఇవ్వకుండా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేశారని మండిపడ్డారు. తీవ్రవాదుల మాదిరి రైతులను పొలాల వెంబడి తరుముతున్నారన్నారు. ఫార్మా విలేజ్ వలన వచ్చే లాభమేంటో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర పెద్దలను తాను కలవటం తప్పు అయితే.. సీఎం గవర్నర్‌ను కలవటం కూడా తప్పే అని అన్నారు.

## కాంగ్రెస్ కుంభకోణాలను బయటపెట్టడానికికే ఢిల్లీకి వెళ్లా

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నేను ఢిల్లీకి వెళ్లింది అనుముల కుటుంబ కుంభకోణాలు బయటపెట్టేందుకు వెళ్లానని, మళ్లీ కూడా కుంభకోణాలను బయటపెడుతూనే ఉంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కొడంగల్‌లో ప్రజల తిరుగుబాటు, పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్ అంశం, రాష్ట్రంలో భూసేకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న దురాగతాలపై తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఢిల్లీకి వెళితే బీజేపీతో కాళ్ల బేరానికి వెళ్లినట్లా..? మరీ బీజేపీకే చెందిన గవర్నర్‌ను రేవంత్ రెడ్డి కలిస్తే అది కాళ్ల బేరానికి వెళ్లినట్లు కాదా..? అదానీ కాళ్లు పట్టుకొని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన మీద ఈడీ కేసు కాకుండా చూసుకున్నాడా..? లేదా..? చెప్పండి. నేను మలేషియా వెళ్లకుండానే వెళ్లినట్లు మీడియా వాళ్లు ఎలా రాస్తారు..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ తుగ్లక్ ప్రభుత్వం నిర్ణయం కారణంగా అధికారులు బలి అవుతున్నారు. ప్రభుత్వం కుట్రలో అధికారులు బలి కావద్దని కోరుతున్నా. కొడంగల్‌లో రైతులతో భూసేకరణ పంచాయితీ వచ్చినప్పుడు పిలిచి మాట్లాడని కుసంస్కార ప్రభుత్వం ఇది. మా ప్రభుత్వంలో కూడా భూ సేకరణ సమస్యలు వస్తే రైతులను మెప్పించి ఒప్పించి, వాళ్ల కడుపులో తల పెట్టి మేము మంచి పరిహారం ఇచ్చాం. మల్లన్న సాగర్ వంటి ప్రాజెక్టును పూర్తి చేశాం. కానీ ఈ ముఖ్యమంత్రికి 9 నెలలుగా కొడంగల్‌లో ఆందోళన చేస్తున్న రైతులను కలిసే సమయం లేదని కేటీఆర్ మండిపడ్డారు. కలెక్టరే స్వయంగా దాడి జరగలేదని చెబుతున్నాడు. ఐజీ మాత్రం దాడి జరిగిందంటున్నారు. కానీ ఇది ఇంటలిజెన్స్ వైఫల్యం. దాడి జరుగుతున్న సమయంలో సెక్యూరిటీ ఏదీ? ఉద్దేశ పూర్వకంగా గొడవ సృష్టించి రైతులు భూసేకరణకు సహకరించటం లేదని భూములను గుంజుకునే కుట్ర చేస్తున్నారు. ముఖ్యమంత్రికి రియల్ ఎస్టేట్ ఫార్ములా, బ్యాగ్‌ల ఫార్ములా మాత్రమే తెలుసు.

## 21, 22 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

భారత రాష్ట్రపతి ముర్ము పర్యటించనున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారుల తో సమావేశమయ్యారు. కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు మాన్యువల్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఆమె ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని అన్నారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు అన్ని వేదికల వద్ద తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ౖ÷ర్ టెండర్లను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఓంజఆ శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖ ను ఆదేశించారు. డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, డీజీ అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్‌రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## జార్ఖండ్‌లో తొలిదశ ఎన్నికలు పూర్తి

ఉండగా, లోహర్‌దాగా, సిమ్‌దేగా నియోజకవర్గాలు వరుసగా 65.99శాతం, 64.31శాతాలలో రెండవ స్థానంలో కొనసాగుతున్నాయి. రాంచీలో అత్యల్పంగా 53శాతం ఓటింగ్ నమోదైనట్లు ఇసి పేర్కొంది.÷రిలిదశలో ప్రముఖ క్రికెట్ ప్లేయర్ ఎం.ఎస్.ధోనీ రాంచీలో తన ఓటు హక్కుని వినియోగించుకున్నారు. పోలింగ్ కొనసాగుతోందని, డ్రోన్లతో భద్రతను పర్యవేక్షిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. జార్ఖండ్‌లో తొలిదశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి 46.25 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల కమిషన్ (ఇసి) ప్రకటించింది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, ఆయన భార్య కల్పనా సోరెన్‌లు రాంచీలో తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు జార్ఖండ్‌లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని హేమంత్ సోరెన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గుమ్లా నియోజకవర్గం 52.11 శాతం పోలింగ్‌తో ముందంజలో కొనసాగుతుండగా, లోహర్‌దాగా, ఖుంటిలు వరుసగా 51.53 శాతం, 51.37 శాతం పోలింగ్‌తో రెండవ స్థానంలో కొనసాగుతున్నట్లు ఇసి తెలిపింది.

# వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి చేయించింది బీఆర్ఎస్సేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. దాడులతో రాష్ట్రాన్ని ఏం చేద్దామనుకుంటున్నారని ప్రశ్నించారు. కలెక్టర్‌పై దాడిని బీఆర్ఎస్ ఎందుకు ఖండించలేదని, పదేండ్లుగా సీఎంగా పనిచేసిన కేసీఆర్ దీనిపై మాట్లాడరేంటని భట్టి నిలదీశారు. రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బీఆర్ఎస్‌కు ఇష్టం లేదని చెప్పారు. దాడి చేస్తే ఊరుకుంటామని అనుకుంటే మూర్ఖత్వమే అని అన్నారు. ఎవ్వరున్నా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించడం లేదని, అమాయకులైన ప్రజలను రెచ్చగొట్టి దాడి చేయించారని డిప్యూటీ సీఎం భట్టి ఆరోపించారు. భూమి కోల్పోతున్న రైతుల బాధ తమకు తెలుసని, భూమి కోల్పోయే వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తున్నామని భట్టి చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధితోనే రూరల్ ఏరియా అభివృద్ధి చెందుతుందని వివరించారు. పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే భూసేకరణ కీలకమని ఆయన తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధి సాధిస్తే తప్ప ప్రపంచంతో పోటీ పడలేమని భట్టి స్పష్టం చేశారు. కొడంగల్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ప్లాన్ చేస్తున్నామని, రూరల్ ఏరియాకు అభివృద్ధిని విస్తరింపజేస్తామని ఆయన వివరించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తాము ప్రజల పక్షాన పోరాడామని, తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ తరహాలో వ్యవహరించలేదని బీఆర్ఎస్ తీరుపై భట్టి మండిపడ్డారు. ఉద్యమంలో కూడా అమాయకులను రెచ్చగొట్టా రని, మీ కోసం అమాయక ప్రజలు బలి కావాలా అని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. దాడి ఘటనపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై దాడి చేయడం అమానుషమని, అధికారం కోల్పోవడంతో ఫ్రస్టేషన్ లో బీఆర్ఎస్ నేతలు ఇలాంటి దాడులను ప్రోత్సహిస్తున్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిని ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. దాడి చేసిన వారితో పాటు దాడికి ప్రోత్సహించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను, పాల్గొన్న వారిని విడిచిపెట్టమని.. అందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కలెక్టర్, అధికారులపై దాడికి పాల్పడిన వారు కేటీఆర్‌తో ఫోన్‌లో టచ్‌లోనే ఉన్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు చేయవచ్చని సూచించిన మంత్రి.. కలెక్టర్, అధికారులపై దాడులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని తప్పుబట్టారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఇక ఫోన్ ట్యాపింగ్‌లో ఉన్నవాళ్లు జైలు ఊచలు లెక్క పెట్టాల్సిందే.. వారు ఎక్కడ దాక్కున్న రప్పించి జైలుకు పంపిస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ముగ్గురు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ పత్తి కొనుగోళ్లపై నెలకొన్న సందిగ్ధంపై నోరు మెదపడం లేదని.. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ కనీసం పత్తికి మద్దతు ధర గురించి మాట్లాడటం లేదని విమర్శించారు. నోరు తెరిస్తే మూసీ ప్రక్షాళను అడ్డుకుంటామని మాట్లాడుతున్నారు తప్ప రైతుల గురించి మాట్లాడటం లేదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి కొందరు రైస్ మిల్లర్ల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. రైతులను ఇబ్బందులు పెట్టేవారిపై చర్యలు తీసుకుంటామని.. రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరిక చేశారు. వారం రోజులల్లోగా మొత్తం ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాంతంలో ఇప్పుడిప్పుడే రైతులు వరి కోతలు ప్రారంభించారని.. రైస్ మిల్లర్లతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వికారాబాద్ ఘటన వెనుక ఉన్నవారిని గుర్తించి.. ఆ నిందితులను మీడియా ముందు ప్రవేశ పెడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రైతుల పేరుతో కొందరు పింక్ కలర్ ముసుగు వేసుకుని దౌర్జన్యానికి పాల్పడ్డారని మంత్రి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటన వెనక ఎవరున్నారో బయటపెడతామని చెప్పారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమానికి హాజరైన మంత్రి.. భూములు, ఇళ్ల సమస్యలు, హౌసింగ్ బోర్డు ఇందిరమ్మ ఇళ్ల గురించి అధికంగా దరఖాస్తులు, ఫిర్యాదులు వచ్చినట్లు మీడియాకు తెలిపారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతీ పేదవారికి ఇళ్లు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించామన్నారు. 24 లక్షల ఇళ్లు పేదలకు ఇస్తామని ఎన్నికల సమయంలో మాట ఇచ్చామని.. ఇచ్చిన మాట ప్రకారం ఇండ్లు ఇస్తామని చెప్పారు. మొదటి విడతలో స్థలం ఉన్నవారికి నిర్మాణం కోసం డబ్బులు ఇస్తామని ఆయన చెప్పారు. గ్రామ సభలు నిర్వహించి లబ్దిదారుల ఎంపిక చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దేశంలోనే రోల్ మోడల్‌గా కొత్త ఆర్‌వోఆర్ చట్టం తీసుకు వస్తామన్నారు. రూ.2 లక్షలకుపైగా ఉన్న రైతుల రుణమాఫీ చేయాల్సి ఉందని, డిసెంబర్ 9వ తేదీ లోపు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

## దేశంలో ఇక బుల్డోజర్ న్యాయం చెల్లదు

చేయడం సరికాదని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. కేవలం నిందితులో లేక దోషులో అయినంతమాత్రానా, వాళ్ల ఇండ్లను కూల్చడం రాజ్యాంగవ్యతిరేకమే అవుతుందని సుప్రీంకోర్టు చెప్పింది. వివిధ నేరాల్లో నిందితులుగా ఉన్న వారి ఇండ్లను అక్రమంగా కూల్చుతున్నారని వేసిన పిటీషన్‌పై సుప్రీంకోర్టు న్యాయవిచారణ చేపట్టింది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసుల్లో తీర్పును ఇచ్చింది. నిందితుల ఇండ్లను కూల్చడం రాజ్యాంగ వ్యతిరేకం అని, అలాంటి చర్యలకు పాల్పడిన అధికారులపై పెనాల్టీ వేయాలని కోర్టు సూచించింది. నిందితులు, దోషులకు కొన్ని హక్కులు ఉంటాయని కోర్టు చెప్పింది. ఈ క్రమంలో బుల్డోజర్ల న్యాయంపై దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను జారీ చేసింది. రాత్రికి రాత్రే మహిళలు, చిన్నారులను వీధుల్లో చూడడం సంతోషకరమైన అంశం కాదు అని కోర్టు వెల్లడించింది. ఇండ్లను, అక్రమ ప్రాపర్టీలను ధ్వంసం చేసే పక్రియను వీడియో తీయాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ప్రజాభూమిలో అక్రమ నిర్మాణం చేపడితే తమ ఆదేశాలు ఆ కేసుల్లో అమల్లోకి రావు అని కోర్టు తెలిపింది. వివిధ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆస్తులను బుల్డోజర్లతో కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అధికారులు ఒక వ్యక్తి దోషి అని తేల్చి చెప్పలేరని, జడ్జిలా వ్యవహరించి నిందితుల స్థిరాస్తులను కూల్చివేయడం తగదని స్పష్టం చేసింది. రాష్ట్రాలు, ఆయా ప్రభుత్వాల అధికారులు మితిమీరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే ధిక్కార చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ధర్మాసనం హెచ్చరించింది. కూల్చివేత పక్రియలో నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే, ఆ ఆస్తి పునరుద్ధరణకు సంబంధించిన పరిహారాన్ని అధికారుల జీతం నుంచి వసూలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది.'కార్యనిర్వాహక అధికారి ఒక వ్యక్తిని దోషిగా ప్రకటించలేరు. ఆ అధికారి న్యాయమూర్తిగా మారి, నిందితుల ఆస్తులను కూల్చివేయాలని నిర్ణయం తీసుకోలేరు. ఏకపక్ష చర్యల నుంచి పౌర హక్కులకు రాజ్యాంగం రక్షణ కల్పిస్తుంది. ఒక సామాన్య పౌరుడి ఇంటి నిర్మాణంలో అతడి ఎన్నో ఏళ్ల శ్రమ, కలలు కలగలిసి ఉంటాయి. ఇప్పటివరకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు, అక్రమ నిర్మాణాలపై తుది ఉత్తర్వులకు సంబంధించిన వివరాలు అందులో పొందుపరచాలని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. అయితే, రహదారులు, ఫుట్‌పాత్‌ల మీద, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలకు తమ ఆదేశాలు వర్తించవంటూ మినహాయింపు నిచ్చింది.

## మరోమారు మోడీ విదేశీ పర్యటన

గ్లోబల్ సౌత్ నినాదంతో ప్రపంచం లోని దక్షిణ దిక్కున ఉన్న దేశాల గళాన్ని బలంగా వినిపిస్తున్న ప్రధాని మోదీకి ఈ మూడు దేశాల పర్యటన వ్యూహాత్మక ప్రాధాన్యతగా మారింది. ఆయా దేశాలతోనే కాదు, ఆ ఖండాలతోనే సంబంధాలను మరింత మెరుగుపరుచుకోవడంలో ఈ పర్యటన కీలకంగా మారనుంది. ప్రధాని నరేంద్ర మోదీ రెండు ఖండాల పర్యటన వివిధ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా ప్రపంచ వేదికపై భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఆఫ్రికా, దక్షిణ అమెరికా ఖండాలతో పాటు కరేబియన్ దీవుల్లో దేశాలతో భారత బంధం మరింత దృఢోపేతం కానుంది.ప్రధాని మోదీ నైజీరియా పర్యటన విశేషాలను గమనిస్తే.. 17 ఏళ్ల తర్వాత భారత ప్రధాని తొలిసారిగా నైజీరియాలో పర్యటిస్తున్నారు. ఆ దేశ అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ప్రధాని మోడీ, నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు మధ్య వివిధ అంశాలపై చర్చలు జరుగుతాయి. ఇవి రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించడం, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో దోహదపడతాయి. భారత్, నైజీరియా దేశాలు 2007 నుంచి వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి. ఇందులో భాగంగా ఆర్థిక, ఇంధన, రక్షణ రంగాల్లో సహకారం అందించే ఒప్పందాలు కూడా ఉన్నాయి. దాదాపు 200 భారతీయ కంపెనీలు నైజీరియాలో ఇప్పటికే 27 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టాయి. ప్రధాని మోదీ ఇక్కడ భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. మోదీ పర్యటన రెండు దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది. నవంబర్ 18, 19 తేదీల్లో బ్రెజిల్‌లోని రియోడిజనీరో నగరంలో జరగనున్న జి20 సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారు. గతేడాది జీ-20 సదస్సును భారత్ విజయవంతంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఆ సదస్సుకు బ్రెజిల్ వేదికైంది. ప్రస్తుతం బ్రెజిల్, దక్షిణాఫ్రికాతో పాటు భారతదేశం కూడా ఉ20 ట్రోకాలో భాగంగా ఉంది. ఈ సమ్మిట్‌లో ప్రధాని మోదీ ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన వివిధ అంశాలపై భారతదేశ వైఖరిని వ్యక్తపరుస్తారు. భారతదేశంలో ఉ20 న్యూఢిల్లీ లీడర్స్ స్టేట్‌మెంట్ ఫలితాలను కూడా సమీక్షిస్తారు. అంతే కాకుండా జి-20లో పాల్గొనేందుకు వచ్చిన పలువురు ప్రపంచ నేతలతో కూడా ప్రధాని ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు. 1968 తర్వాత భారత ప్రధాని గయానాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడంతో ప్రధాని మోదీ గయానా పర్యటన చారిత్రక సందర్భంగా మారింది.

# కోచింగ్ సెంటర్ల అతిప్రచారానికి అడ్డుకట్ట

కోచింగ్ సెంటర్ల అతి ప్రచారాలకు అడ్డుకట్ట వేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 'మా కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకుంటే వందశాతం జాబ్ సెక్యూరిటీ ఇస్తాం.. నూటికి నూరు శాతం జాబ్ గ్యారంటీ' ఇలాంటి ప్రకటనలు ఇకపై కనిపించకూడదని కోచింగ్ సెంటర్లను కేంద్రం హెచ్చరించింది. ఇలాంటి మోసపూరిత, అవాస్తవ ప్రకటనలతో కోచింగ్ సెంటర్లు అభ్యర్థులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న కోచింగ్ సెంటర్లకు కేంద్రం బుధవారం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ విషయంలో కేంద్ర వినియోగదారుల భద్రత సంస్థకు అనేక ఫిర్యాదులు వస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. 'తమ సక్సెస్ రేటు, సివిల్స్‌లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు తీసుకున్న కోర్సులు మొదలైన విషయాల గురించి కోచింగ్ సెంటర్లు ఉద్దేశపూర్వకంగా విద్యార్థుల నుంచి కొంత సమాచారాన్ని దాస్తుండడం గమనించినట్లు కేంద్రం వెల్లడించంది. ఇలా విద్యార్థులను తప్పుదోవ పట్టించే విషాయలను అంగీకరించబోమని అన్నారు. అందువల్ల వాటి నిర్వాహకుల కోసం పలు మార్గదర్శకాలు రూపొందించామని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే వెల్లడించారు. కోచింగ్ సెంటర్లకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, అయితే ప్రకటనలనేవి వినియోగదారుల హక్కులను దెబ్బతీయకూడదని ఆమె అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటికి ఇప్పటికే జరిమానాలు విధించామని తెలిపారు. ప్రస్తుతం కేంద్రం రూపొందించిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారికి వినియోగదారుల రక్షణ చట్టం కింద పెద్ద మొత్తంలో జరిమానా విధిస్తామని అధికారులు పేర్కొన్నారు. కోచింగ్ సెంటర్లు అందించే కోర్సులు, వాటి వ్యవధికి సంబంధించి తప్పుడు ప్రకటనలు చేయకూడదన్నారు. అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైన తర్వాత వారి రాతపూర్వక అనుమతి లేకుండా కోచింగ్ సెంటర్‌లు అభ్యర్థుల పేర్లు, ఫొటోలు ఉపయోగించకూడదని తెలపింది. కోర్సుల గురించి ముఖ్యమైన సమాచారాన్ని బహిర్గతం చేయాలని పేర్కొంది.

# ఆదిలాబాద్ వెలిగిపోతోంది

### ఉద్యోగాల వేటలో సామాన్యుల అసామాన్య ప్రతిభ

### ఒకేసారి ఆరు ఉద్యోగాలు కొట్టేసిన యువతి నిఖిత

**ఆదిలాబాద్,(క్రైమ్ మిర్రర్):** ఇటీవలి కాలంలో ఆదిలాబాద్ జిల్లాల్లో పలువురు సర్కార్ కొలువులు సొంతం చేసుకుంటున్నారు. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని చిన్న బుగ్గారం చిన్న పల్లె నుంచి కూడా పలువురు యువతీ యువకులు ఈ ఏడాది సర్కార్ కొలువులు సొంతం చేసుకున్నారు. గతంలో ఈ గ్రామానికి చెందిన కొందరు జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపిక కావటం ఆ పల్లెని ఓ మలుపుతిప్పింది. వారిని ప్రేరణగా తీసుకున్న తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించాలని పట్టుబట్టారు. ప్రస్తుతం ఈ గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందినవారి సంఖ్య అక్షరాలా 82 మందికి చేరింది. వీరంతా రెవెన్యూ, పోలీసు, విద్య, వైద్యం వంటి వివిధ శాఖల్లో ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది జరిగిన పలు ప్రభుత్వ నియామకాల్లో ఆదిలాబాద్ జిల్లా తండాకు చెందిన ఓ యువతి ఏకంగా ఆరు ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించింది. గురుకుల డీఎల్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకర్‌గా నిలిచింది. చిన్నబుగ్గారానికి చెందిన నిఖితకు చిన్నప్పటి నుంచి టీచింగ్ అంటే మహా ఇష్టం. ఎప్పటికైనా యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కావాలనేది ఆమె లక్ష్యం. దీంతో ప్రయత్నాలు ప్రారంభించింది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఏడాది వ్యవధిలోనే ఏకంగా 5 ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైంది. గతేడాది 2023 సెప్టెంబర్ నుంచి 2024 ఆగస్టు వరకు జరిగిన పలు ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమై.. పరీక్షలు రాసింది. రోజుకి 7 నుంచి 10 గంటల వరకు ష్టపడి చదివి అనుకున్నది సాధించింది. మొదట సోషల్ వెల్ఫేర్‌లో పీజీటీగా, ఆ తర్వాత టీజీటీ అనంతరం.. జేఎల్, డీఎల్, గ్రూప్ 4 పోస్టులకు వరుసగా ఎంపికైంది. తాజాగా టీఎస్పీఎస్సీ నిర్వహించిన జేఎల్ పరీక్షలోనూ సత్తా చాటింది. చిత్తశుద్ధితో ప్రయత్నిస్తే పేదరికం అడ్డు కాదని నిఖిత నిరూపించింది.

## ముస్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు



**నిర్మల్, (క్రైమ్ మిర్రర్):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంల బుధవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. 15వేల రూపాయల లంచం తీసుకుంటూ మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ షాకీర్ పట్టుపడ్డాడు. బిల్ కలెక్టర్ భరత్ సర్వీస్ బుక్ ఎంట్రీ కొరకు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నట్లు సమాచారం. కాగా, మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు చేస్తుండటంతో ఉద్యోగ వర్గాల్లో కలవరం మొదలైంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చేనేత కార్మికుడి ఆత్మహత్య

**రాజన్న సిరిసిల్ల, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం నుంచి ఆదరణ కరువై నేతలన్నలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో ఓ వెలుగు వెలిగిన చేనేత రంగం నేడు ఆర్డర్లు లేక వెలవెలబోతున్నాయి. తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో మరో నేత కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జిల్లా కేంద్రంలోని ఎర్రం కొమ్రయ్య (55) అనే వ్యక్తి ఇంట్లో ఊరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య కమల, ఇద్దరు కొడుకులు శ్రీకాంత్, సాయి కిరణ్, కూతురు వరలక్ష్మి ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇందిరమ్మ పాలన కాదు.. రాక్షస పాలన

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటున్న రేవంత్‌రె డ్డి రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం, రాజీవ్ పరిపాలన అని చెబుతూనే రాక్షస పాలన సాగిస్తుందని విమర్శించారు. పచ్చని పొలాల్లో ఫార్మసిటీ పేరిట చిచ్చుపెట్టారు. న్యాయం కోసం ప్రజలు ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. నడి రాత్రి రైతులను అరెస్టు చేయడమే మీ రైతు రాజ్యమా..? అని ప్రశ్నించారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకలపై ఎన్ని ఆంక్షలు పెట్టినా ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదన్నారు. జనం మిమ్మల్ని ప్రజాక్షేత్రంలోనే ఎండగట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని, అక్రమంగా అరెస్టు చేసిన పట్నం నరేందర్ రెడ్డి, రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# అక్రమ అరెస్టులను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆందోళన



**వికారాబాద్, (క్రైమ్ మిర్రర్):** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. నరేందర్ రెడ్డి వెంటనే విడుదల చేయాలని కోస్గిలో బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తప్పుడు కేసులతో ప్రశ్నించే గొంతులను అణిచివేయలేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూరిత రాజకీయాలకు పాల్పడతు న్నదని ఆరోపించారు. ఆందోళనలు చేపట్టిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. బలవంతంగా వాహనాల్లో అక్కడ నుంచి తరలించారు. కాగా, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధైర్యం చెప్పారు. ఇవాళ ఉదయం హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్కులో వాకింగ్ వెళ్లిన నరేందర్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో పట్నం నరేందర్ రెడ్డికి కేటీఆర్ ఫోన్ చేశారు. అక్రమ అరెస్టుపై ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక నియంత విధానాలపై పార్టీ న్యాయపరంగా పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు. నరేందర్ రెడ్డి సతీమణి శృతికి కూడా కేటీఆర్ కాల్ చేసి ధైర్యం చెప్పారు. మీ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ మొత్తం అండంగా ఉంటుందని తెలిపారు. నరేందర్ రెడ్డి అరెస్టుపై బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ కోర్టులో న్యాయపోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు.

**బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతూనే ఉంటుంది : కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి**

సీఎం రేవంత్ రెడ్డి అప్రజాస్వామిక చర్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. కొడంగల్‌లో రైతుల తిరుగుబాటుతో రేవంత్ రెడ్డి కంగుతిన్నారని అన్నారు. ఆ డ్యామేజీ కంట్రోల్ కోసమే లగచర్లలో జరిగిన ఘటనను బీఆర్ఎస్ పార్టీకి ఆపాదించే కుట్రలో భాగంగానే తనను అరెస్టు చేశారని పేర్కొన్నారు. ప్రజలు సమస్యల్లో ఉన్నప్పుడు ప్రజల గొంతుకై ప్రశ్నించడం ప్రతిపక్షాల బాధ్యత అని పట్నం నరేందర్ రెడ్డి తెలిపారు. సమస్యలకు పరిష్కారం ఆలోచించకుండా ప్రతిపక్ష నాయకులను వేధించడం ప్రభుత్వ పనిగా మారిందని విమర్శించారు. ప్రభుత్వం బాధ్యత మరిచినప్పుడు ప్రతిపక్షం ప్రశ్నిస్తూనే ఉంటుందని.. అది తప్పా అని ప్రశ్నించారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో సోమవారం అధికారులపై దాడి ఘటనపై ఆ అర్ధరాత్రి నుంచే పోలీస్ యాక్షన్ షురూ అయింది. అర్ధరాత్రి వేళ.. కరెంట్ సరఫరా నిలిపేసి.. ఇంటర్నెట్ సేవలు బంద్ చేసి.. ఇండ్ల తలుపులు బద్దలు కొడుతూ.. ఇల్లిల్లూ సోదాలు చేసి.. సుమారు 300 మంది పోలీసులు 55 మందిని పట్టుకొని బంధించారు. పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విచారణ అనంతరం 16 మంది రైతులకు కోర్టుకు రిమాండ్ చేశారు. వారికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ కోర్టు తీర్పు ఇవ్వగా, పరిగి సబ్ జై లుకు తరలించారు. అలాగే బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ కేబీఆర్ పార్క్ వద్దకు వాకింగ్‌కు వచ్చిన పట్నం నరేందర్ రెడ్డిని కూడా అరెస్టు చేశారు. కాగా, నరేందర్ రెడ్డి అరెస్టుపై బీఆర్ఎస్ భగ్గుమంది. కొడంగల్ నియోజకవర్గవ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేయాలని పిలుపునిచ్చింది.

**కామారెడ్డిలో...**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని అజమాబాద్ గ్రామంలో అదనపు కలెక్టర్ ఎదుట రైతులు ఆందోళనకు దిగారు. సన్న వడ్ల కొనుగోలులో సొసైటీ నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేశారు. గ్రామాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ విక్టర్ ఎదుట రైతులు తమ సమస్యలను ప్రస్తావించారు. సొసైటీ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రైస్ మిల్లర్లు ధాన్యం కటింగ్ తీస్తుండడంతో తమకు ఆర్థిక నష్టం కలుగుతోందని, సొసైటీ అధికారులు సన్న వడ్ల కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం చూపిస్తున్నారని రైతులు పేర్కొన్నారు. తక్షణమే సొసైటీ విధానంలో మార్పులు చేసి ధాన్యం కొనుగోళ్లను చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు.

## రోడ్డుపై బైఠాయించిన రైతులు

### సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

మహబూబ్‌నగర్, నవంబర్ 13 (ఆర్ఎన్ఎ) : ధాన్యం కొనుగోళ్లలో రోజులు గడుస్తున్నా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం గోపన్‌పల్లి గ్రామంలో నేటికీ వడ్లు కొనుగోలు ప్రారంభించలేదంటూ ఆగ్రహించిన రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఎంతో కష్టపడి పంటలు పండిస్తే ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కల్లాల్లోనే ధాన్యం మొలకెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ట్రాక్టర్‌కి కట్టి ఊరేగించిన అనంతరం దహనం చేశారు.

## కేసీఆర్ ఫార్మాసిటీపై ముందు చూపుతో వ్యవహరించారు

### నివాసాలు లేని చోట డిజైన్ చేశారు

### హైదరాబాద్‌లోనే 40శాతం భారత దేశంలో బల్క్ డ్రగ్స్ ఉత్పత్తి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఫార్మా సిటీ ఏర్పాటు విషయంలో ఎంతో ముందు చూపుతో వ్యవహరించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ముచ్చర్లలో ఫార్మా పార్క్ పెట్టి అక్కడ నివాసాలు రాకుండా, 50 ఏళ్ల పాటు ఎలాంటి సమస్య లేకుండా ఫార్మా సిటీని డిజైన్ చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. కొడంగల్‌లో ప్రజల తిరుగుబాటు, పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్ అంశం, రాష్ట్రంలో భూసేకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న దురాగతాలపై తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఫార్మా స్యూటికల్స్, లైఫ్ సైన్సెన్స్ రంగంలో మన హైదరాబాద్ లో ఐడీపీఎల్‌ను అప్పటి ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి. ఐడీపీఎల్ సంస్థ ఎంతో మందికి గొప్ప వాళ్లను తయారు చేసింది. రెడ్డి ల్యాబ్ ఓనర్ సహా చాలా మంది ఐడీపీఎల్ నుంచి వచ్చారు. 40 శాతం భారత దేశంలో బల్క్ డ్రగ్స్ ఉత్పత్తి హైదరాబాద్‌లోనే జరుగుతుందని గర్వంగా చెబుతున్నా. కరోనా సమయంలో పారాసిటామల్ టాబ్లెట్స్ కావాలని అమెరికా అధ్యక్షుడు కూడా అడిగారని కేటీఆర్ గుర్తు చేశారు. హైదరాబాద్ ఫార్మా స్యూటికల్ రంగంలో లీడర్‌గా తయారైంది. దాన్ని మరింత పెంచాలని కేసీఆర్ నిర్ణయించారు. అదే విధంగా తెలంగాణను ఫార్మా రంగంలో రారాజు చేసేందుకు కేసీఆర్ ఎంతో ముందుచూపుతో ఫార్మాసిటీ ప్లాన్ చేశారు. తెలంగాణ ఏర్పడిన వెంటనే మనం పంచాయితీలు పెట్టుకోకుండా తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాలని కేసీఆర్ మాకు చెప్పారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలోనే చైనాలో జరిగిన వరల్డ్ ఎకానమీ ఫోరమ్ సమావేశానికి కేసీఆర్ వెళ్లారు. చైనా ప్రపంచానికి తయారీ రంగంలో లీడర్ ఎట్ల అయిందని కేసీఆర్ రెండు రోజులు అక్కడే ఉండి పరిశీలించారు. ఒకే చోట 70 వేల ఎకరాల తయారీ రంగం ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి ఎందుకు అక్కడ ఆ విధంగా ఏర్పాటు చేశారో తెలుసుకున్నారు. స్కేల్ ఆఫ్ ఎకానమీ ఉండే విధంగా అన్ని సంస్థలు ఒకే దగ్గర ఉండే విధంగా చేస్తే ప్రయోజనం ఉంటుందని చైనా వాళ్లు కేసీఆర్‌కు చెప్పారు. దీంతో హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత ఫార్మా పారిశ్రామిక వేత్తలతో కేసీఆర్ సమావేశమయ్యారు. వాళ్లు కూడా ఒకే చోట ఫార్మా కంపెనీలు పెట్టాలని కోరారు. దీంతో కేసీఆర్ ఎంతో ముందు చూపుతో వ్యవహరించారు. ముచ్చర్లలో ఫార్మా పార్క్ పెట్టి అక్కడ నివాసాలు రాకుండా, 50 ఏళ్ల పాటు ఎలాంటి సమస్య లేకుండా ఫార్మా సిటీని డిజైన్ చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. మూడు హెలికాప్టర్లలో పారిశ్రామిక వేత్తలను తీసుకెళ్లి ముచ్చర్లలో ఫార్మా సిటీకి ప్లాన్ చేశారు. దాదాపు 8 ఏళ్లు కష్టపడి 14 వేల ఎకరాలను మేము సేకరించాం.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారులపాలు

### వారం రోజులుగా కొనుగోళు కేంద్రాల వద్దనే ధాన్యం

### బోనస్ మాట దేవుడెరుగు.. కొనే నాథుడే లేడు : మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** క్వింటాల్‌కు రూ. 500 ఇస్తానన్న సీఎం రేవంత్ బోనస్ మాట దేవుడెరుగు.. కనీసం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసే నాథుడే లేడని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలైందని హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. గతేడాది నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగితే ఈ సంవత్సరం కృష్ణా నదిలో పుష్కలంగా నీళ్లు రావడం వల్ల ఐదున్నర లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. సాగు పెరిగిన కారణంగా నల్గొండ జిల్లాలో ఏడున్నర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం అంచనా వేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల మూడు లక్షల మెట్రిక్ టన్నులు కూడా కొనుగోలు చేసే పరిస్థితి నల్గొండ జిల్లాలో లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలయిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. సకాలంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేక, గన్నీ బస్తాలు అందించలేక రైతులను ఇబ్బంది పెడుతున్నారు. రైతులు రూ .1800లకు క్వింటాల్ చొప్పున దళారులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేను అడుగుతున్నాను ఎన్నికల ముందు బాండ్ పేపర్ రాసి రైతులకు 500 బోనస్, 15000 రైతుబంధు ఇస్తానని చెప్పి మాట తప్పవా లేదా? రైతుల వడ్ల లోడ్ ఎత్తమంటే మహారాష్ట్రకు నోట్లో కట్టల లోడ్ ఎత్తుతున్నాడు ముఖ్యమంత్రి. నల్గొండ జిల్లాలో 9,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే, రూ. 200 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంటే అందులో రూ. 50 కోట్లు మాత్రమే చెల్లించారు.

## ఎడిటోరియల్



# హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి అడుగులు !

హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం కావాల్సి ఉంది. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు, దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్చలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి రాకుండా చూసుకోవాలి. ఈ క్రమంలో బడ్జెట్ ప్రతిపాదనలను చూశాక హైదరాబాద్ రూపురేఖలు మారబోతున్నాయి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో నగర అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించారు. శంషాబాద్ విమానాశ్రయం వరకూ మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ.1500 కోట్లు, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు రూ.1,525 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు, మెట్రో వాటర్ వర్క్సుకు రూ.3,385 కోట్లు కేటాయించారు. నగరంలో పారిశుద్ధ్య, మురుగు, నీటి, తాగునీటి సమస్యలు గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు భట్టి విమర్శించారు. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కేటాయింపులు ఇంతగా గతంలో ఎప్పుడూ జరగలేదు. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన దానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయాన్ని చేస్తుంది. ఈ సంస్థలో ఆస్తుల పరిరక్షణకు, విపత్తుల నిర్వహణకు ప్రత్యేక విభాగాలు ఉంటాయి. బడ్జెట్‌లో హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు కేటాయించారు. దీంతో ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడానికి వీలవుతుంది. అలాగే అన్యక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు వీలవుతుంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్ధతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చెందుతుంది. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించుకుంటాయి. ఈ ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ.1500 కోట్లు ప్రతిపాదించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చూడాలి. ఇకపోతే జిహెచ్‌ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు రూ.3,065 కోట్లు కేటాయింపు కూడా కలసి రానుంది. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, ఓఆర్ఆర్‌కు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, పాత నగరానికి మెట్రో విస్తరణకు రూ.500 కోట్లు, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌కు రూ.50 కోట్లు కేటాయింపు జరిగింది. ఇవన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్‌ఓ, వీఆర్‌ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్ట య్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టింది. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త ఆలోచన చేసి, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ హైడ్రా అనే ఓ ప్రత్యేక విభాగాన్నే ఏర్పాటు చేశారు. బడ్జెట్‌లో 'హైడ్రా'కు 200 కోట్ల రూపాయల కేటాయింపు ప్రభుత్వ సంకల్ప శుద్ధికి నిదర్శనం. జీహెచ్‌ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరిం చేందుకు సీఎం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్‌ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి రానున్నాయి.

**రాజకీయ నాయకులు ఉచ్చనీచాలు మరచి మాట్లాడుతున్నారు. దిగజారుడు భాషను ప్రయోగించి, రాజకీయాలను పూర్తిగా కలుషితం చేస్తున్నారు. ఎప్పుడు ఎలా మాట్లాడాలన్న హుందాతనం లేకుండా పోయింది. బహిరంగ సభల్లోనూ బజారు భాష వాడుతున్నారు. వాడూ,వీడూ..లుచ్చా లఫంగా లాంటి పదాలు ఉపయోగిస్తున్నారు. వారే కాకుండా వారి అనుచరగణం కూడా సోషల్ మీడియా వేదికగా జుగుప్సాకరంగా వ్యవహరిస్తునన్నారు.**

పోలీసులు కేసులు పెట్టి దొంగలను పట్టుకునే పనిలో పడ్డారు. జగన్ హయాంలో కావచ్చు, కెసిఆర్ హయాంలో కావచ్చు...అప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఇప్పుడు ఎపిలోకూటమి, తున్నారు. పోలీసులు వరుసగా వైసీపీ నేతలపై కేసులు నమోదు చేస్తున్నారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డితో పాటు వైసీపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్లపై ఎస్సీ, ఎస్టీ కేసులను పోలీసులు నమోదు



# బజారుభాషపై తిరగబడాల్సిందే !

హద్దూపద్దూ లేకుండా పోతోంది. ఈ క్రమంలో ప్రజలు ఇలాంటి వారిపై తిరగబడాలి. అలా మాట్లాడుతున్నప్పుడు ఎవ్వరైనా సరే నిలదీయం నేర్చుకోవాలి. పరస్పర విమర్శలతో ప్రజలను, సమస్యలను పక్కదారి పట్టించే కొత్త ఎత్తుగడ నేర్చుకున్నారు. తమ అవినీతి బయటపడకుండా చూసుకుంటున్నారు. గత పదేళ్ల కెసిఆర్ కుటుంబ పాలనలో ఎన్నో అవినీతి అక్రమాలు జోరుగా సాగాయి. ప్రజాధనం లూటీ అయ్యింది. విచారణ సాగుతున్నాయి. ఇందులో ఏ ఒక్కదానికీ సమాధానం లేదు. కానీ కెటిఆర్ లాంటి వారు బజారుభాషతో విమర్శలు గుప్పిస్తున్నారు. అవినీతి అంటూ రంకెలు వేస్తున్నారు. తానేమీ తక్కువ కాదన్నట్లుగా సిఎం రేవంత్ కూడా అలాంటి భాషనే వాడుతున్నారు. ఇలా ఎవరు వాడినా తప్పే. ఎపిలో జగన్ కూడా అలాగే అలవాటు చేసుకున్నారు. ఐదేళ్లపాటు కెసిఆర్ బాటలో రాష్ట్రాన్ని లూటీ చేశారు. అభివృద్ధిని పక్కన పెట్టి ప్రజల సొమ్ముతో సోకులు చేసుకున్నారు. ఇకపోతే ఈ రెండు పార్టీలకు చెందిన సోషల్ మీడియా ఉన్మాదులు మరింతగా రెచ్చిపోతున్నా. నాగరిక సమాజం ఆమోదించని విధంగా భాషతో విమర్శలు చేస్తున్నారు. ఎంతగా అంటే తల్లీచెల్లికి తేడా లేకుండా విమర్శలకు దిగుతున్నారు. అంతెందుకు జగన్ సొంత చెల్లెలు షర్మిలను లక్ష్యంగాచేసుకుని వైసిపి సోషల్ మీడియా దుర్మార్గులు చేస్తున్న కామెంట్లు చూస్తే..అలాంటి వారిని బహిరంగంగా ఉరితీయడమే సరైనదన్న భావన వస్తోంది. ప్రముఖుల ఇళ్లలోని ఆడవాళ్లను దూషించడానికి కూడా వెనకాడడం లేదు. జగన్ అధికారం లో ఉన్నా, విపక్షంలో ఉన్నా ఇదేతీరు కొనసాగుతోంది. ఉచ్చనీచాలు మరచి మహిళలను దారుణంగా కించపరుస్తున్న తీరుతో ఇప్పుడు ఎపిలో

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే బరితెగింపు కొనసాగింది. దీతో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీకి చెందిన సోషల్ మీడియా ఉన్మాదులపై వేట మొదలైంది. ఐదేళ్ల తన పాలనలో చేసిన దుర్మార్గాలను మరచిపోయి జగన్ ఇప్పుడు నీతి వ్యాఖ్యలు వల్లెవేస్తున్నారు. తెలంగాణలో కూడా సోషల్ మీడియాలో అసంబద్ధ ప్రచారాలపై ప్రభుత్వం కఠినంగానే ఉంటోంది. నిజానికి పార్టీలు ఏవైనా, వ్యక్తులు ఎవరైనా బజారుభాష మాట్లాడితే ముందుగా ప్రజలు నిలదీయాలి. కేసులు పెట్టాలి. అలా మాట్లాడిన వారిని బొక్కలో తోసేదాకా పోరాడాలి. ప్రభుత్వంలో ఉన్నవారు సైతం హుందాగా సంయమనంతో ఉండాలి. భాషను దుర్వినియోగం చేయడం సరికాదు. ఇకపోతే సోషల్ మీడియా వ్యవహారం ఇప్పుడు ఎపిని కుదిపేస్తోంది. ఇంతకాలం ఓపిక పట్టిన కూటమి ప్రభుత్వం మేల్కొంది, మెల్లగా దగుల్బాజీ పనులు చేస్తున్న వారిని గుర్తించి కేసులు పెడుతోంది. వైసీపీ సోషల్ మీడియా పూర్వ ఇన్‌చార్జి సజ్జల భార్గవ్ రెడ్డి మంగళవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. గుడివాడ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరారు. సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమంలో అభ్యంతరకర పోస్టులు పెట్టారని,సజ్జల భార్గవ్ రెడ్డి ఆదేశాలతో ఆ పోస్టులు పెట్టానని విచారణలో ఖాజాబాబా వెల్లడించారు. ఇకపోతే మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంతగడ్డ పులివెందులలో పోలీసులు వైసీపీ సోషల్ మీడియా సైకోల తీగలాగు

చేశారు. నిందితులు ఇద్దరి కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. ఇప్పటికే సజ్జల భార్గవ్ రెడ్డి, అర్జున్ రెడ్డిలపై పులివెందుల పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. మరోవైపు ప్రభుత్వ ఆదేశాల మేరకు వైసీపీ సైకో ఫ్యాక్టరీపై ఉక్కుపాదం మోపేందుకు ఏపీ పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందుకోసం సైబర్ నిపుణులతో స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వ పెద్దలు, మహిళా మంత్రులు, వారి కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఫేక్ ఐడీలతో పోస్టులు పెట్టినా గుర్తించి పట్టుకునే విధంగా సాంకేతికతను వియోగిస్తున్నారు. అందుకు సంబంధించిన ప్రత్యేక టీమ్‌లను రంగంలోకి దింపారు. జిల్లాలోని రాజకీయ పార్టీలు, సామాజిక వర్గాలకు చెందిన సోషల్ మీడియా గ్రూపులపై నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. ఇప్పటికే తప్పుడు ప్రచారం చేసిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు, సానుభూతిపరు లను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీంద్రరెడ్డిని పోలీసులు మంగళవారం ఉదయం 5 గంటలకు కడప రెండో అదనపు మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం రవీందర్‌రెడ్డికి జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. ఇవన్నీ ప్రస్తుతం కనిపిస్తున్న కేసులు. ఇక విదేశాల నుంచి తెలంగాణ నేతలపై పోస్టులు పెడుతున్న సంఘటనలు ఉన్నాయి. వీరిని కూడా బోనెక్కిస్తే తప్ప మార్గం లేదు. బజారు భాషను వాడినా, సోషల్ మీడియా వేదికగా ఇష్టం వచ్చినట్లుగా పోస్టులు పెట్టినా కఠిన చర్యలు తీసుకుంటేనే పరిస్థితి అదుపులోకి రాగలదు.

(ఆధ్యాత్మిక చింతన)

## ఉసిరి శివస్వరూపం... అందుకే కార్తీక దీపం

### కార్తీక మాసానికి, ఉసిరి మధ్య ఉన్న సంబంధం అంతాఇంతా కాదు.

కార్తిక మాసంలో ఉసిరికి ఎంతో ప్రాధాన్యత ఉంటుందని తెలిసిందే. కార్తిక మాసం వచ్చిందంటే చాలు చాలా మంది శైవ క్షేత్రాల్లో ఉసిరితో దీపాలను వెలిగిస్తుంటారు. ఇక కార్తిక పౌర్ణమి రోజు స్నానం చేసే నీటిలో ఉసిరి వేసుకొని స్నానం చేస్తారననే విషయం తెలిసిందే. పురాణాల ప్రకారం ఉసిరి చెట్టును ఈశ్వర స్వరూపంగా భావిస్తారు. అందుకే ఈ మాసంలో ఉసిరి చెట్టును పూజిస్తారు. ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపాలను వెలిగిస్తుంటారు. ఇలా చేయడం వల్ల కష్టాలన్నీ దూరమై మంచి జరుగుతుందని విశ్వసిస్తుంటారు. వ్యాస మహర్షి రచించిన శివమహాపురాణంలో ఈ విషయాలను వెల్లడించారు. ఇక ఉసిరికాయ అంటే లక్ష్మీదేవికి కూడా ప్రతిరూపమని భావిస్తుంటారు. అందుకే కార్తిక మాసంలో ఉసిరి దీపం వెలిగిస్తే లక్ష్మీదేవీ అనుగ్రహం లభిస్తుందని విశ్వసిస్తారు. ఇక కార్తిక పౌర్ణమి రోజున ఉసిరి దీపాలను వెలిగించడం ఎంతో మంచిదని చెబుతుంటారు. ఈ రోజు ఉసిరి దీపాన్ని వెలిగించడం వల్ల శ్రీ మహావిష్ణువు అనుగ్రహం కూడా లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. అలాగే కార్తిక పౌర్ణమి రోజున ఉసిరి దీపాన్ని వెలిగిస్తే నవగ్రహ దోషాలు తొలగిపోతాయని చెబుతుంటారు. కార్తిక మాసంలో ఉసిరి దీపాన్ని వెలిగించే సమయంలో కొన్ని నియమాలు పాటించాలని పండితులు చెబుతున్నారు. శివాలయం లేదా విష్ణు ఆలయ ప్రాంగణంలో నీటితో శుభ్రం చేసి వరిపిండితో ముగ్గు పెట్టాలి. ముగ్గును పసుపు కుంకుమలతో, పూలతో అలంకరించాలి. తరువాత ఉసిరికాయను తీసుకుని, పై భాగంలో గుండ్రంగా తొలిచి, ఆ తర్వాత అందులో నెయ్యిని నింపాలి. ఆ తర్వాత తామర కాడలతో తయారైన వత్తులను వేసి దీపాన్ని వెలిగించాలి. దీపాన్ని పసుపు కుంకుమలతో, అక్షింతలతో అలంకరించాలి.

# నిరంకుశ పాలనతో రాష్ట్రాలు కుదేలు

అధికారం శాశ్వతమని ఏ రాజకీయ పార్టీ అయినా అనుకుంటే పొరపాటు. వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టికరచి పోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ఇటీవలి ఎన్నికల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే జరిగింది. నిరంకుశంగా పాలించి, అప్పులను మిగిల్చిన నేతల్లో పాశ్చాత్తాపం కానరావడం లేదు. వీరి పాలన దేశానికి ఓ హెచ్చరిక కావాలి. ప్రజలు క్షేత్రంగా చేసుకుని పాలన చేయాలి.

ప్రజాగ్రహంలో ఎన్టీఆర్ లాంటి వారు కూడా కొట్టుకు పోయారు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ

ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించు కోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులు తున్నాయి. కర్నాటకలో బిజెపి పాలనలను ఈసడించుకున్న ప్రజలు అక్కడ కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మోడీకి ప్రజలు గట్టి దెబ్బనే కొట్టారు. గతంలో 320 సీట్ల వరకు సంపాదించిన బిజెపి 240 సీట్లకు పరిమితం అయ్యింది. ఎన్‌డిఎ మిత్రపక్షాల ఊతకర్రతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. అప్పుల కుప్ప చేసి పథకాలను ప్రకటించి ప్రజలను ఓట్ల రూపంలో మలచుకోవడంలో

తీసుకున్నందుకు యమూల్యం చెల్లించుకుంది. తాను పుట్టి పెరిగిన పార్టీలను అణగ దొక్కడంలో కెసిఆర్ ఎలాంటి వెనకడుగు వేయలేదని రాష్ట్ర రాజకీయాలను చూస్తే అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్, టిడిపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు ఫలించలేదు. ఇప్పుడు ఆయనకే ఉనికిలేకుండా పోయింది. ఇక తెలంగాణలో తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు ఇంతటి విపత్కర ఎదుర్కో వాల్సి వస్తుందిన ఊహించి ఉండక పోవచ్చు. విపక్షాలు పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఓ రకంగా అది కెసిఆర్ వైఫల్యంగానే చూడాలి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడనేవాడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించాలి. ఈ కారణంగా కేసీఆర్‌కు ప్రత్యామ్నాయం కావాలనుకున్న వారికి కాంగ్రెస్ పార్టీ కనిపించింది. రేవంత్ రెడ్డిని ప్రత్యమ్నాయ నేతగా చూసి ఎన్నుకున్నారు. అయినా కెసిఆర్ ఆయన కుటుంబ పార్టీలో మార్పు కానరావడం లేదు. ఎపిలో కూడా అరాచక పాలన సాగించిన జగన్ ఇప్పుడు టిడిపి ప్రబుత్వం అరాచకం చేస్తోందని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు ఓటుతో పక్కకు తప్పించడంతో కళ్లు బైర్లు కమ్మాయి. ప్రజాస్వామ్యం గురించి ఇప్పుడు జగన్ పలవరిస్తున్నారు. బెంగాల్లో కమ్యూని స్టులు ఇదే ధోరణిలో 30ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు

అధికార పార్టీ నేతలు ఆరితేరారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. ఈ అప్పులు ఇప్పుడు తీర్చే శక్తి కూడా రాష్ట్రాలకు లేకుండా పోతున్నది. అందుకే ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. కెసిఆర్ లేదా జగన్ తన ఇష్టం వచ్చినట్లుగా ముందుకు సాగుతూ ప్రజలను విశ్వాసంలోకి తీసుకోకుండా, కేవలం తన సొంత నిర్ణయాలతో మభ్యపెట్టే ప్రయత్నాలు చేసి దివాళా తీయించారు. వరదలు వస్తే గట్టిగా వారి పక్షాన నిలబడి ఆదుకునే ప్రయత్నాలు సాగడం లేదు. అన్నింటికీ మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు మంచిది కాదు. ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో ఇద్దరు నేతలు విఫలమవుతున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడిపారు. ప్రగతిభవన్ ఛాయలకు ఎవరు రాకుండా చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపిలకు కూడా పర్మిషన్ ఉండాల్సిందే. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉందన్న ఆరోపణలనిఉ నిర్లక్ష్యం చేశారు. పెరిగాయి. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. కేసీఆర్, జగన్‌లు చిన్నపాటి విమర్శలను కూడా స్వీకరించలేని స్థితికి చేరుకున్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 14-11-2024


# వాటర్ వర్క్స్ డిపార్ట్ మెంట్ లో కార్మికులకు ప్రభుత్వాలు ఇచ్చిన జీ.ఓ.ని అమలు చేయకపోవడం మరీ దారుణం

## ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి



**గండిపేట్(క్రైం మిర్రర్):** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ డిపార్ట్ మెంట్ రాజేంద్రనగర్ డివిజన్ జర్నల్ మేనేజర్ సాయి లక్ష్మి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. హైదరాబాద్ మహానగర్ మంచినీటి సరఫరా మురుగు నీటిపారుదల మండలి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నార. కార్మికులకు జీ.ఓ.ఎమ్మెస్ నెంబర్ 60 ప్రకారం వాటర్ సప్ లై విధులు నిర్వహిస్తున్న కార్మికులకు రూ,,19500/-లు, కంప్యూటర్ ఆపరేటర్స్ లకు రూ,,22,750/-లు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. జీ.ఓ.ని గత ప్రభుత్వం తేదీ:11/07/ 2021 విడుదల చేయడం జరిగిందన్నారు.. అప్పటినుండి ఇప్పటివరకు రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జీ.ఓ నెంబర్ 60 ని వెంటనే అమలు చేయాలన్నారు. ఈ యొక్క కార్మికులు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నటువంటి అనుబంధ సంఘంలో టి.ఆర్.ఎస్.వీ.కే లో ఉన్నారన్నారు.. కానీ కార్మికులను పట్టించుకున్న దాఖలాలు లేవు ఇప్పుడు కార్మికులు ఏఐటియుసి నాయకులను సంప్రదించడం జరిగిందన్నారు. కార్మికులు వారి బాధలు వెళ్లబోసుకున్నారు చాలీచాలని జీతాలతో సతమత మవుతున్నామని చెప్పడం జరిగిందన్నారు. స్పందించిన వనంపల్లి జైపాల్ రెడ్డి అధికారులను కలవడం, పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కార్మికుల వేతనాలు పెంచకుండా అధికారులు నిర్లక్ష్య ధోరణి కనబరుస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన 2021 సంవత్సరంలో ఇచ్చిన జీవో అమలు చేసి అప్పటి నుండి ఏరియస్ కూడా కార్మికులకు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీ.వో.ని అమలు చేయకుంటే రాజేంద్రనగర్ డివిజన్ వాటర్ వర్క్స్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.మహేందర్ , శ్రీనివాస్ రెడ్డి, చెన్నకేశవులు గౌడ్ , ప్రవీణ్ యాదవ్ , రామకృష్ణ , రమల , స్వాతి , తదితరులు పాల్గొన్నారు.



# వాసవి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16న కార్తీక దీపోత్సవం

గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ వాసవి సంఘం ఆధ్వర్యంలో కార్తీక దినోత్సవాలను ఈ నెల 16వ తేదీన నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. అల్కాపూర్ ఎంజీ పార్కులో ఈ దీపోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ హాజరుకావాలని వాసవి సంఘం సభ్యులు ఆహ్వానించారు. తప్పకుండా కార్తీక దీపోత్సవాలకు హాజరవుతానని ఆయన వాసవి సంఘం సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, కావ్య శ్రీరాములు, శైలజ,శ్రీరాములు, శివగంగ, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 17న జరిగే మహాపడి పూజకు హాజరుకావాలని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు ఆహ్వానం



గండిపేట్(క్రైం మిర్రర్): దైవ చింతన ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. మణికొండ మర్రిచెట్టు శివాలయం ఆలయంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజను ఈ నెల 17వ తేదీన నిర్వహిస్తున్న స్వాములు కోరారు. ఈ మేరకు ఈ మహాపడి పూజలకు హాజరుకావాలని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు అయ్యప్ప స్వాములు ఆహ్వాన పత్రిక అందజేశారు.



# ఘనంగా కాంగ్రెస్ నాయకుడు బుద్దోళ్ల శ్రీరాములు జన్మదిన వేడుకలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజల్లో ఉండే నాయకులకు తప్పక గుర్తింపు ఉంటుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుద్దోళ్ల శ్రీరాములు జన్మదినాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మైలార్‌దేవ్‌పల్లిలోని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నివాసంలో బుద్దోళ్ల శ్రీరాములు జన్మదినం సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేయించి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ మహేందర్ గౌడ్, కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, కావ్య శ్రీరాములు, శైలజ,కార్పొరేటర్ సాగర్ గౌడ్, నార్సింగి మార్కెట్ కమిటీ మెంబర్ ఏర్పుల కుమార్, శ్రవణ్ కుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు ఐకెపి సెంటర్ సద్వినియోగం చేసుకోవాలి

## పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం మార్కెట్ యార్డులో ఉన్న ఐకెపి సెంటర్ ద్వారా రైతులు తమ ధాన్యం విక్రయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ అన్నారు. ఆయన రైతులకు మద్దతు ధరపై వివరాలు తెలియజేస్తూ, మిల్లుల వద్ద ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మాత్రమే విక్రయించాలని సూచించారు. రామకృష్ణ మాట్లాడుతూ.. రైతులు తమ ధాన్యాన్ని ఐకెపి సెంటర్ ద్వారా అమ్మినట్లయితే, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ. 2,320కు అదనంగా రూ. 500 బోనస్‌తో కలిపి మొత్తం రూ. 2,820 పొందవచ్చని చెప్పారు. దీంతో రైతులకు మంచి లాభం చేకూరుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మార్కెట్ సెక్రటరీ రఘునందన్ రెడ్డి, సీఈవో యాదగిరి, లక్ష్మయ్య, ఏఈఓ అఫ్రీన్, మార్కెట్ సూపర్వైజర్ అరుణ్,పలువురు రైతులు పాల్గొన్నారు.





# 28 న జిల్లా సదస్సును విజయవంతం చేయండి

## ఆర్ పి ఐ.రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్

**మంచిర్యాల ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్.పి.ఐ) మంచిర్యాల జిల్లా సదస్సు ను ఈనెల 28 న నస్పూర్ ప్రెస్ క్లబ్ లోనిర్వహిస్తామని,పార్టీ సదస్సు కరపత్రాలు రాష్ట్ర అధ్యకులు కుతాడి శివరాజ్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈసందర్భంగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ)రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్,జిల్లా అధ్యక్షుడు కారుకూరి శ్రీనివాస్ జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. జిల్లాలో అనేక సమస్యలు ఉన్నాయని పార్టీ ద్వారా రాష్ట్ర, ప్రభుత్వం, దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించడానికి పార్టీ అధ్వర్యంలో ప్రజా,కార్మిక సదస్సును నిర్వహించండం జరుగుతుందని తెలిపారు.జిల్లా ప్రజలు,కార్మికులు, పార్టీ కార్యకర్తలు అందరూ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్, జిల్లా అధ్యక్షుడు కారుకూరి శ్రీనివాస్ కోరారు.ఈ కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ)పార్టీ మహిళ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా, తెలంగాణ లేబర్ యూనియన్ జైపూర్ మండల అధ్యక్షుడుపేద్దల్ల చంద్రకాంత్,అంగిడిసతీష్,జే.శివకుమార్,అంగిడి కుమర స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# పుస్తేమెట్టెలు అందించిన వట్టినాగులపల్లి మాజీ సర్పంచ్ స్వరూపనాగేష్‌యాదవ్



**గండిపేట్(క్రైం మిర్రర్):** సేవా కార్యక్రమాలను చేపట్టడం ద్వారా మనశాంతి కలుగుతుందని వట్టినాగులపల్లి మాజీ సర్పంచ్ స్వరూపనాగేష్‌యాదవ్ పేర్కొన్నారు. నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన చాకలి పాండు కూతురి పెళ్లికి ఆమె పుస్తేమెట్టెలు అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ స్వరూపనాగేష్‌యాదవ్ మాట్లాడుతూ గ్రామంలోని అందరిని సమానంగా చూసుకుంటూ అవసరం ఉన్న వారికి తమవంతు అండగా నిలుస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో సైతం మరింత మందికి కార్యక్రమాలను చేపట్టి పుస్తెమెట్టెలు అందిస్తామని సూచించారు.

# ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలి

## ఎంజీఐటీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఆదపలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని ఎంజీఐటీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మహాత్మ గాంధీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ వారి సహకారంతో నిర్వహించిన ఈ రక్తదాన శిభిరంలో సుమారు 90 మంది పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆయన హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం అవశ్యకతను, యువత ముఖ్యంగా సామాజిక బాధ్యతను కలిగి ఉండాలని సూచించారు. ఈ శిభిరంలో రక్తదానం చేసిన విద్యార్థులను, అధ్యాపకులను ఆయన అభినందదించారు. ఈ కార్యక్రమంలో ప్రతిమ సాయి వైద్యశాల వైద్యులు డాక్టర్ శ్రవంతి, ప్రకాష్, రంజిత, సారంగపాణిలు, లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ విజయలక్ష్మి, లయన్ అరుణ, లయన్ ధర్మేందర్‌రెడ్డి, కళాశాల సెక్రటరీ జె.ప్రతాప్‌రెడ్డి, బర్నాబాస్, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్డు వేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి





**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ లోని వీకర్ సెక్షన్ కాలనీలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కాంట్రాక్టర్ సిసి రోడ్ నిర్మాణ పనులను చేపడుతున్నారు. నాణ్యత ప్రమాణాలకు సంబంధించిన అధికారుల పర్యవేక్షణలో ప్రారంభించవలసిన సిసి రోడ్డు పనులను సదరు కాంట్రాక్టర్ తన ఇష్టానుసారంగా ఎటువంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పూర్తిస్థాయిలో రోబో సాండ్ తో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులపై స్థానికులు ప్రశ్నిస్తే అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వారిపై ఎదురుదాడికి దిగుతున్నారని స్థానికులు వాపోతున్నారు. కార్పొరేషన్ మేయర్ డిప్యూటీ మేయర్ గ్రామంలోనే నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేపడుతుంటే మిగతా డివిజన్లో పరిస్థితి ఏమిటని ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణం స్పందించి నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని నాసిరకం రోడ్లు వేస్తున్న కాంట్రాక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక కాలనీవాసులు బాలాపూర్ గ్రామ నాయకులు మీడియాతో ఆవేదనను తెలిపారు.

# కోట్లు పలుకుతున్న రైతుల భూములకు లక్షలు ఎలా ఇస్తారు...?

నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మాసిటీ పేరుతో రైతులను మోసం చేసింది - శ్రీరాములు అందెల


నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఫోర్త్ సిటీ పేరుతో రైతులను మోసం చేస్తుంది - శ్రీరాములు యాదవ్

సబితా ఇంద్రారెడ్డి జిల్లా మంత్రిగా ఉన్నప్పుడు ఫార్మాసిటీ రైతుల పక్షాన ఎందుకు మాట్లాడలేదు – శ్రీరాములు అందెల

ఫోర్త్ సిటీ భూ బాధితులకు న్యాయపరమైన నష్టపరిహారం ఇవ్వాలి - శ్రీరాములు అందెల



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం ఫోర్త్ సిటీ ఏర్పాటలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ తెలిపారు. అలాగే అగర్మియ గూడ, లేమూరు,తిమ్మాపూర్, రాచులూరు ఈ నాలుగు గ్రామాల రైతుల దగ్గర నుండి ఫోర్త్ సిటీ వరకు 300 ఫీట్ల రోడ్డు కోసం వారి భూములను ప్రభుత్వం తీసుకుంటుందని దాని విలువ ఎకరాకు 5 నుండి 6 కోట్ల వరకు పలుకుతుంన్నది,కానీ ప్రభుత్వం మాత్రం 19 లక్షలు చెల్లిస్తామని అంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు వారు అడిగిన విధంగా పరిహారం చెల్లించాకే తదుపరి పనులు చేపట్టాలని శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు.సబితా ఇంద్రారెడ్డి జిల్లా మంత్రిగా ఉన్నప్పుడు ఫార్మాసిటీ భూ బాధితులకు ఎందుకు అండగా నిలపడలేదని ఇప్పుడు తన రాజకీయ మనుగడ కోసం మొసలి కన్నీరు కాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మాసిటీ పేరుతో నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల దగ్గర నుండి సేకరించినటువంటి 15 వేల ఎకరాలలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేయబోతుందని రైతులకు మరియు నియోజకవర్గ ప్రజలకు స్పష్టం చేయాలని ఈ సందర్భంగా అందెల డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేంతవరకు వారి పక్షాన భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.



## బిల్డర్ సురేష్‌స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ

**గండిపేట్(క్రైం మిర్రర్):** అయ్యప్ప స్వామి నామస్మరణతో మణికొండ మున్సిపాలిటీ మారుమోగింది. అల్కాపూర్ రోడ్ నెంబర్ 13లో బిల్డర్ సురేష్ స్వామి ఆధ్వర్యంలో మహాపడి పూజ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తిగీతాలను ఆడిపాడారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థప్రసదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, శ్రావణ్‌కుమార్ తదితరులున్నారు.

## మంజూరైన పనులపై కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్ పరిశీలన






**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజల ఇబ్బందులను తెలుసుకోని వాటికి పరిష్కార మార్గాలు చూపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్ అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 18వ వార్డు దాత్రి కాలనీలో హెచ్ఎండిఏ ద్వారా మంజూరైన సీసీ రోడ్డు పనులను కాంట్రాక్టర్ సురేందర్‌రెడ్డి, హెచ్ఎండిఏ ఏఈ, కాలనీ వాసులతో కలిసి రోడ్డును, డ్రైనేజీ పైపులైన్‌లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాల నిమిత్తం పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తేస్తే వాటిని పరిష్కరిస్తానన్నారు. అభివృద్ధి పనులకు ప్రజలు పూర్తిగా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ప్రజలు ఉన్నారు.

## కోకాపేట్‌లో వరుణ్ మోటర్స్ మారుతీ స్విఫ్ట్ డిజాయర్ కారును లాంచ్ చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్






**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట్ వరుణ్ మోటర్స్ షోరూమ్‌లో నూతన మారుతీ స్వీఫ్ట్ డిజాయర్ కార్న్ లాంచ్‌ను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ఆవిష్కరించారు. అనంంతరం ఆయన మాట్లాడుతూ సేఫ్టీ పరంగా ఈ కారు మారుతీలో చాలా మేలైన మోడల్ అని దీంట్లో ఎయిర్బాగ్స్ ఉండి, ఇందులో ప్రయాణం చేసే వారు సురక్షితంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సాగర్ గౌడ్, నరసింహ, నాగేష్ యాదవ్, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టపడిన వారికి పదవులు రావా..?


### నోట్ల కట్టలు ఉంటేనే పదవులు ఇస్తారా..?

తమకు జరిగిన అన్యాయంపై న్యాయ పోరాటం చేస్తా

ఎన్ఎస్‌యూఐ రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులు దుడ్డు ప్రణయ్



గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను పార్టీ అధిష్టానం గుర్తించకపోవడం దారుణమని ఎన్ఎస్‌యూఐ రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులు దుడ్డు ప్రణయ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో మధ్యలో చేరిన వారికి పదవులు ఇచ్చి మొదటి నుంచి పని చేసిన వారిని విస్మరించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నార్సింగి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీకి చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు సంబంధించిన సమావేశాన్ని గత రెండు నెలల క్రితమే కాంగ్రెస్ మండల పార్టీ ప్రెసిడెంట్ అధ్యక్షతన నిర్వహించారని తెలిపారు. తమకు ఈ సమావేశం గురించి సమాచారం లేకున్నా హాజరయ్యేందుకు వెళ్లిన తనను, ఓ మైనార్టీ సోదరిని, మరికొంత మంది కార్యకర్తలను బలవంతంగా బయటకు పంపించారని గుర్తు చేశారు. ఈ సమావేశం కేవలం కౌన్సిలర్లకు, పార్టీ ప్రధాన నాయకులకు సంబంధించిన సమావేశమంటూ తమను గెంటేశారని ఆవేదన చెందారు. పదవులు ఊరికేనే రావు డబ్బులు పెడితేనే పదవులు వస్తాయని, రూ.50 లక్షలు నీ దగ్గర ఉన్నాయా అంటూ నాడు కొందరు ప్రశ్నించారన్నారు. తానొక దళితుడినని తనను దూరం పెట్టారని, నార్సింగి గ్రామంలో మైనార్టీలు, దళితులు చాలామంది ఉన్నారని, కానీ ఎవరికి న్యాయం జరగలేదని వివరించారు. డబ్బు ఉంటేనే పదవులు వస్తాయా.. జెండా మోసిన వారికి కష్టపడ్డ వారికి పదవులు రావా అన్నారు. ఈ విషయంపై న్యాయపోరాటం చేస్తానని తెలిపారు.



## జిల్లా దిశా కమిటీ మెంబర్ అంబోజి శ్రీనివాస్ కు ఘన సన్మానం

### శాలువాతో సన్మానించిన రావిరాల యాదవ సంఘ సభ్యులు

**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల గ్రామంలోని సూర్యగిరి ఎల్లమ్మ యాదవ సంఘం అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్ మరియు నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు నక్క శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా దిశా కమిటీ మెంబర్ గా నియమితులైన అంబోజి శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎడ్ల శ్రీశైలం యాదవ్, ఈటమోని కొమురయ్య యాదవ్,దూదిమెట్ల మల్లేష్ యాదవ్, అంబోజి శ్రీధర్ యాదవ్, సలేకుల శ్రీనివాస్ యాదవ్,నరేందర్, ఆంజనేయులు, ఎన్.శ్రీకాంత్,ఎన్.మహేష్, యు.నాగరాజు, ఎస్.నాగరాజు,ఎన్.శివకుమార్, ఎస్.సాయి కిరణ్,ఎస్.శ్రీకాంత్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య



**మద్దిరాల క్రైమ్ మిర్రర్:** మద్దిరాల మండలంలోని చిన్న నమిల గ్రామంలో వివాహిత దెబ్బేటీ గణిత భర్త మహేష్ 33 సంవత్సరాలు భార్యాభర్తల మధ్య మనస్పర్ధల కారణంగా ఉదయం ఐదున్నర గంటలకు వాళ్ళ యొక్క పత్తి చేనులో పురుగుల మందు తాగగా సూర్యాపేట హాస్పటల్ కు తీసుకెళ్తుండగా మార్గం మధ్యలో నూతనకల్ దగ్గర చనిపోవడం జరిగింది. ఆమె యొక్క తండ్రి అయిన దడిదల జగ్గయ్య యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం పూర్తి చేసి శవాన్ని వారి కుటుంబానికి అప్పగించడం జరిగింది. కుటుంబ తగాదాల కారణంగా క్షణికావేశంలో పురుగుల మందు తాగడం జరిగింది.

## ద్వందనీతితో స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం అభివృద్ధికి ఆటంకం కలిగించవద్దు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం అభివృద్ధికి ఆటంకం కలిగించ వద్దని మహేశ్వరం నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రములో విలేఖరులకు అందజేసిన పత్రిక ప్రకటనలో కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత స్వార్ధ రాజకీయాలకోసం బిఆర్ఎస్ నాయకులు ప్రజలను రెచ్చగొట్టి అభివృద్ధికి ఆటంకం కలిగించి ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చూస్తున్నారని వారి ఆటలు ఇక కొనసాగవని పాండురంగా రెడ్డి అన్నారు. సబితా ఇంద్రారెడ్డి తను మంత్రిగా కొనసాగిన సమయంలో వేలాది ఎకరాల రైతుల మరియు ప్రభుత్వ భూములను రైతుల ప్రజల, అభీష్టానికి వ్యతిరేకంగా సేకరించి నేడు సంపిన వారే సంతాప సభ పెట్టినట్లుగా సబితా ఇంద్రారెడ్డి సభలు పెట్టి రైతుల మెదల్లో విషాన్ని నింపడం ఎంతవరకు సమంజసమో గ్రహించాలని పాండురంగా రెడ్డి హితవు పలికారు. నేడు ప్రపంచ స్థాయిలో పోటి పడేలా ఫ్యూచర్ ఫోర్త్ సిటీని నిర్మించాలన్న తలంపుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్తు అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని రోడ్డు నిర్మాణానికి పూనుకుంటే కుటిల బుద్ధితో నేడు అడ్డుకోవడానికి సబితా ఇంద్రారెడ్డి రైతులను రెచ్చగొట్టడం ఎంతవరకు సమంజసమో రైతులు గ్రహించాలని ఒక నాడు మెడమీద తల వున్నోడు ఎవరైనా ఇక్కడ ముచ్చెర్ల పార్మసిటీ నిర్మిస్తారా అని నాడు పార్మసిటి లోని రైతులను రెచ్చగొట్టి అధికార పార్టీలో మంత్రి పదివి రావడంతోనే అదే రైతుల భూములని బలవంతగా సేకరించి అతి తక్కువ నష్ట పరిహారాన్ని ఇచ్చింది మీరు కాదా, సెజ్ ల పేరుతో వేలాది ఎకరాలు ప్రైవేటు సంస్థలకు దారదత్తం చేసింది మీరుకార, మాస్టర్ ప్లాన్ లో భాగంగా కొంగర నుండి రోడ్డు నిర్మాణం చేయలన్నది నిజం కాదా? సంవత్సరాలుగా నష్ట పరిహారం ఇవ్వకుండా అధికారం లో కొనసాగింది మీరు కారా అని,

గత ప్రభుత్వంలో అవినీతి అరాచకం దోపిడీ చేస్తే నేడు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ద్వారా అభివృద్ధి చేస్తుందని రేవంత్ రెడ్డి అభివృద్ధి నిర్మాణాలు చేస్తే, ఆ అభివృద్ధి సంక్షేమాలు మరిచిన బిఅర్ఎస్ అరాచకాలు చేస్తుంటే ముమ్మందు ప్రజల్లో బిఅర్ఎస్ పై తిరుగుబాటు తప్పదని ప్రజలను ప్రభుత్వంపై అపోహలను పెంచి రెచ్చగొట్టడం సమాజానికి మంచిది కాదని ఉద్ఘాటించారు.

# రూపాయికి ట్రంప్ సెగ

## కరెన్సీ విలువ 8-10 శాతం తగ్గొచ్చని

## ఎస్బీఐ అంచనా ఇప్పటికే జీవనకాల కనిష్ఠానికిక్షీణించిన రుపీ

## డాలర్‌తో పోల్చితే మారకపు రేటు 84.38 వద్దకు పతనం

## ఫారెక్స్ మార్కెట్‌లో వరుసగా నీరసిస్తున్న భారతీయ కరెన్సీ



న్యూఢిల్లీ, నవంబర్ 11: వచ్చే నాలుగేండ్లలో రూపాయి మారకం విలువ 8-10 శాతం పడిపోవచ్చని ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ అంచనా వేస్తున్నది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నేపథ్యంలో తాజాగా ఎస్బీఐ ఓ నివేదికను విడుదల చేసింది. ఇందులో ట్రంప్ హయాంలో డాలర్‌తో పోల్చితే రుపీ మారకపు రేటు మరో రూ.10దాకా క్షీణించవచ్చని అభిప్రాయపడటం గమనార్హం. '2024 అమెరికా అధ్యక్ష ఎన్నికలు: భారత్, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ 2.0 ప్రభావమెంత?' అన్న శీర్షికతో ఈ రిపోర్టు వచ్చింది.

### మిశ్రమ ఫలితాలు

ట్రంప్ రెండోసారి అధ్యక్ష పీఠమెక్కితే భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఉండవచ్చని ఎస్బీఐ విశ్లేషిస్తున్నది. ముందుగా దేశానికి ఎదురయ్యే సవాళ్ల విషయానికొస్తే.. అమెరికాకు భారత్ నుంచి వెళ్లే ఎగుమతులపై టారీఫ్‌లు పెరగవచ్చని, హెచ్-1బీ వీసాలపై కొత్తగా ఆంక్షలు రావచ్చని, ఫారెక్స్ మార్కెట్‌లో ఒడిదొడుకులకు ఆస్కారం ఉండొచ్చని అంటున్నది. ఈ క్రమంలోనే డాలర్ విలువ మరింత బలోపేతమై రూపాయి మారకం విలువ పతనం కావచ్చని అంచనా వేస్తున్నది. ఇందులో భాగంగానే 8-10 శాతం మేర రుపీ నష్టపోవచ్చని హెచ్చరిస్తున్నది. అయితే భారతీయ తయారీ రంగానికి ప్రోత్సాహకాలు లభించవచ్చని, కొత్త మార్కెట్లకు ఎగుమతులు విస్తరించే వీలుందని, ఆర్థిక స్వావలంబన పెరగవచ్చని కూడా చెప్తున్నది. అమెరికా అధ్యక్షుడిగా తొలిసారి ఎన్నికైనప్పుడూ రూపాయి విలువ దారుణంగా దెబ్బతిన్నదని ఎస్బీఐ ఈ సందర్భంగా గుర్తుచేసింది. ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్‌కు ముందు అధికారంలో ఉన్న ట్రంప్ హయాం లో డాలర్‌తో రుపీ మారకపు రేటు 11 శాతం పతనమైందని చెప్పింది. అయితే జో బైడెన్ హయాంలో కంటే ఇది తక్కువేనని కూడా పేర్కొన్నది. హెచ్-1బీ వీసాల నిబంధనల్ని కఠినతరం చేస్తే ఐటీ, దాని అనుబంధ రంగాల సంస్థలపై ఖర్చుల భారం పెరుగుతుందని కూడా చెప్తున్నది. దీనివల్ల అమెరికా కార్యకలాపాల కోసం ఇక్కడివారిని ఉద్యోగాల్లోకి తీసుకోలేకపోవచ్చని, దేశీయ నియామకాలపై ఇది ప్రభావం చూపవచ్చని కూడా విశ్లేషించింది.

### ఆల్‌టైమ్ కనిష్ఠానికి రుపీ

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఒక పైస దిగజారి సోమవారం మునుపెన్నడూ లేనివిధంగా 84.38 వద్దకు పడిపోయింది. దీంతో డాలర్ ఇండెక్స్‌లో భారతీయ కరెన్సీ మెరుగుపడుతున్నా, దేశీయ మార్కెట్ నుంచి విదేశీ పెట్టుబడుల ఉపసంహరణలు తగ్గుతున్నా.. రుపీ ఇంకా ఒత్తిడిలోనే ఉందని తాజా సరళిని ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు. మరోవైపు పరిస్థితులు ఇలాగే ఉంటే దేశీయ దిగుమతులు భారమవుతాయని, ముఖ్యంగా ముడి చమురు ధరలు పెరిగి పెట్రో ఉత్పత్తుల రేట్లు ఎగిసిపడుతాయన్న ఆందోళనలు ఇప్పుడు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇదే జరిగితే ద్రవ్యోల్బణం ఇంకా భగ్గుమంటుందని, రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్ల కోతలు మరింత ఆలస్యం కావచ్చన్న అంచనాలూ వినిపిస్తున్నాయి. దాంతో అన్ని రంగాల్లో వృద్ధిరేటు మందగిస్తుందన్న భయాలు కనిపిస్తున్నాయి.





# సర్కారీ దవాఖాన మందుల కంటె కల్లు ఇచ్చే కిక్కే వేరు

## డాక్టర్ ఇచ్చే మందుల కంటె రోగులకు తాగే కల్లు మీదే మక్కువ ఎక్కువ

## కల్లు కాదు తాగేది హలోపతి మందులు వాడాలని డాక్టర్లు సూచించాలి

## నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రిలో పేషంట్ దగ్గర కల్లు సీసా లభ్యం

## చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఆస్పత్రి సిబ్బంది, డాక్టర్లు

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 13 : సర్కారీ దవాఖాన డాక్టర్ ఇచ్చే మందుల కంటె గౌడన్న ఇచ్చే కల్లు తాగితేనే రోగం నయం అవుతుందని నమ్మకం కాబోలు రోగులను పరమర్శించడానికి వచ్చిన బంధువులు కల్లు తెచ్చి ప్రేమతో ఇస్తున్నారు. ఈ విచిత్రమైన సంఘటన నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బుధవారం నాడు చోటు చేసుకుంది. ఐ పి మెయిల్ వార్డులోని పేషెంట్ దగ్గర కల్లు బాటిల్ ని ఆసుపత్రి సిబ్బంది కనుగొన్నారు. సహజంగ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారు పేద ప్రజలే ఎక్కువగా ఉంటారు. మూఢ నమ్మకాలతొ మునిగి పోతూ అనారోగ్యానికి గురైతె ఆసుపత్రికి వెళ్లాల్సిన వారు, దేవుళ్ళ చుట్టూ, దొంగ బాబాల చుట్టూ తిరుగుతూ కాసులు పొగుట్టుకుంటున్నారే తప్ప వారి రోగం మాత్రం నయం కావడం ఏమో కాని రోగం ఎక్కువై కూర్చుంటుంది. కాగా గ్రామీణ ప్రాంతాలలో హలోపతి మందుల కంటె గ్రామంలో దొరికే కల్లు పైనె నమ్మకం ఎక్కువ. గ్రామీణ ప్రాంతాలలో 99 శాతం ప్రజలు మూఢనమ్మకాలతోనే కాలం వెల్లదీస్తున్నారు. తిన్నది అరగ పోతే దిష్టి తగిలిందని మిరపకాయలతొ దిష్టి తీస్తారు. కోడి గుడ్డు, అన్నము ముద్దలుగా కట్టి నడిరోడ్లో పెడతారు. ఇంకొంత మంది బాబాల దగ్గరికి, గ్రామంలో అందుబాటులో ఉండే మంత్ర గాళ్లనే నమ్ముతారు కాని మనిషికి తిన్నది అరగ లేదు ఆసుపత్రికి వెల్లాలనే జ్ఞానం మాత్రం ఉండదు. ఇదే అదనుగా కొంత మంది దొంగ స్వాములు, బాబాలు పేద ప్రజల మూఢనమ్మకాలతో ఆడుకుంటూ వారి జేబులకు చిల్లులు పెడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనారోగ్యానికి గురైతే ఆసుపత్రికి వెళ్ళాలి అనె ఇంకిత జ్ఞానాన్ని మర్చి పోతున్నారు. ఈ కోవకు చెందిందే నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి కల్లు తొ వచ్చిన విచిత్రమైన సంఘటన. మందులు, గోళీలు, వాడాల్సిన రోగులు మత్తు పానీయాలకు అలవాటు పడుతున్నారు. ఇప్పటికైనా వైద్యాధికారులు రోగులకు కౌన్సిలింగ్ ఇచ్చి కల్లు కాదు తాగేది హలోపతి మందులు వాడాలని డాక్టర్లు సూచించాలి. ఈ విషయమై విలేకరులు సూపర్డెంట్ వివరణ కోరగా పట్టిపట్టనట్టు వ్యవహరించడం వారి వంతు అయ్యింది. ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే ఆస్పత్రిలోనికి మత్తు పానీయాలు తేవడం జరుగుతుందని ఈ సంఘటన చూసిన వారు ముక్కున వేలు వేసుకుంటున్నారు.

# ఆర్‌బీఐపై వెబ్ సిరీస్

న్యూఢిల్లీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) 90 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంపై స్టార్ ఇండియా వెబ్ సిరీస్‌ను రూపొందించనుంది. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో కేంద్ర బ్యాంక్ కీలక పాత్ర గురించి ఈ వెబ్ సిరీస్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తారు. 1935లో ప్రారంభమైన ఆర్‌బీఐ.. ఈ ఏడాది ఏప్రిల్‌లో 90 వసంతాలు పూర్తి చేసుకుంది. వెస్ సిరీస్ రూపొందించేందుకు ఆర్‌బీఐ 2024 జూలైలో టెండర్లను పిలిచింది. స్టార్ ఇండియా, వయాకామ్ 18, జీ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్, డిస్కవరీ కమ్యూనికేషన్స్ ఇండియా పోటీపడ్డాయి. స్టార్ ఇండియా రూ.6.5 కోట్ల విలువైన ఈ టెండర్‌ను దక్కించుకుంది. 25%-%30 నిముషాల నిడివిగల అయిదు ఎపిసోడ్స్ నిర్మిస్తారు. జాతీయ టీవీ చానెళ్లు, ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌లో ఈ ఎపిసోడ్స్ ప్రసారం చేస్తారు.






# ఎయిర్‌ఇండియాలో విస్తారా విలీనం.. సింగపూర్‌కు చివరి సర్వీసు

న్యూఢిల్లీ, నవంబర్ 11: గత పదేండ్లుగా దేశీయంగా విమాన సేవలు అందించిన విస్తారా ఎయిర్‌లైన్స్ ఇక కాలగర్భంలో కలిసిపోతున్నది. సంస్థ మంగళవారం నుంచి టాటా గ్రూపునకు చెందిన ఎయిర్ ఇండియాలో విలీనం కానుండటమే ఇందుకు కారణం. దీంతో సోమవారం కంపెనీ దేశీయంగా ముంబై నుంచి ఢిల్లీకి, అలాగే అంతర్జాతీయ రూట్‌లో ఢిల్లీ నుంచి సింగపూర్‌ల మధ్య నడుపుతున్న సర్వీసులు చివరివి కానున్నాయి. భారత్‌లో విమాన సేవలు అందించాలనే ఉద్దేశంతో జనవరి 9, 2015న ఢిల్లీ నుంచి ముంబైకి తన తొలి సర్వీసును ప్రారంభించింది. చివరి సర్వీసు కూడా ఇదే రూట్‌లో నడవనుండటం విశేషం. సోమవారం రాత్రి 10.50 గంటలకు ముంబైలో బయలుదేరనున్న యూకే 986 సర్వీసు ఢిల్లీకి 11.50 గంటలకు చేరుకోనున్నది. అలాగే ఢిల్లీ నుంచి సింగపూర్‌కు రాత్రి 11.45 గంటలకు బయలుదేరి వెళ్లనున్నది. టాటా గ్రూపు, సింగపూర్ ఎయిర్‌లైన్స్ సంయుక్తంగా విస్తారా ఎయిర్‌లైన్స్‌ను గతంలో ఏర్పాటు చేశాయి. గత రెండు నెలల్లో ఎయిర్ ఇండియాలో విలీనమైన రెండో సంస్థ విస్తారా కావడం విశేషం. గత నెలలో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌ను విలీనం చేసుకున్నది.

# వన్నె తగ్గిన బంగారం.. మార్కెట్‌లో క్రమేణా క్షీణిస్తున్న ధరలు

## తులం మరో రూ.600 పతనం


## హైదరాబాద్‌లో 79వేల దిగువకు

## రూ.94వేల వద్ద కిలో వెండి రేటు

హైదరాబాద్: గోల్డ్ మార్కెట్ వెలవెలబోతున్నది. దేశీయ విపణిలో 10 రోజుల కిందటిదాకా ఆల్‌టైమ్ హైలను తాకిన బంగారం ధరలు.. ఇప్పుడు దిద్దుబాటుకు గురవుతున్నాయి. రోజుకింత తగ్గుముఖం పడుతున్నాయి. ఈ క్రమంలోనే సోమవారం హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పసిడి రేటు మరో రూ.600 పడిపోయి రూ.79వేల మార్కుకు దిగువన రూ.78,760 వద్ద నిలిచింది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత లేదా బంగారు ఆభరణాలు) 10 గ్రాములు రూ.550 దిగజారి రూ.72,200 వద్ద స్థిరపడింది. అయితే ఢిల్లీలో 24 క్యారెట్ తులం విలువ రూ.79,550గా ఉన్నది. గతంతో పోల్చితే రూ.450 తగ్గింది. ఇక అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, దేశీయంగా కానరాని డిమాండ్ వల్లే ధరలు తగ్గుతున్నాయని అఖిల భారత సరఫా అసోసియేషన్ చెప్తున్నది. నిజానికి దీపావళి రోజున ఆల్‌టైమ్ హైని తాకుతూ 24 క్యారెట్ పసిడి ధర తులం రూ.82,400 పలికింది. కానీ ఈ పది రోజు ల్లో రూ.3,000-3,500 మేర దిగొచ్చింది. వెండి ధరలూ నేలచూపుల్నే చూస్తున్నాయి. ఢిల్లీలో కిలో ధర రూ.600 పడిపోయి రూ.94,000కు పరిమితమైంది. ఇక అంతర్జాతీయ మార్కెట్ విషయానికొస్తే.. ఔన్సు గోల్డ్ 2,650 డాలర్లుగా ఉన్నది. సిల్వర్ 31.52 డాలర్లుగా నమోదైంది.

### మరింతగా తగ్గుముఖం: ఫెడ్ రిజర్వ్

బంగారం, వెండి ధరలు రాబోయే రోజుల్లో మరింతగా తగ్గుముఖం పట్టవచ్చని అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ అంచనా వేస్తున్నది. కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం




సాధించడంతో మదుపరులు తమ పెట్టుబడులను బంగారం, వెండి నుంచి తిరిగి ఈక్విటీలు, బాండ్ మార్కెట్ల వైపు మళ్లిస్తున్నారని, అందుకే గోల్డ్, సిల్వర్ మార్కెట్లలో ఈ కరెక్షన్ ఉందని మార్కెట్ ఎక్స్‌పర్ట్స్ తాజా ట్రెండ్‌ను విశ్లేషిస్తున్నారు. దీంతో మున్ముందు ధరల్లో మరింత దిద్దుబాటుకు అవకాశాలూ లేకపోలేదని వారు చెప్తున్నారు. ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్ల కోతలు సైతం మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయని పేర్కొంటున్నారు.

# చట్టాలకు కట్టుబడే పనిచేస్తున్నాం

## సీసీఐ విచారణపై జొమాటో, స్విగ్గీ

న్యూఢిల్లీ, నవంబర్ 11: కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) చేస్తున్న దర్యాప్తును మీడియాలో వస్తున్న వార్తలు తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ యాప్స్ జొమాటో, స్విగ్గీ తెలిపాయి. నిబంధనల్ని పాటించకుండా వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నారన్న కేసులో ఇంకా సీసీఐ ఏ తుది ఆదేశాలూ ఇవ్వలేదని స్పష్టం చేశాయి.తాము దేశీయ చట్టాలను అనుసరించే పనిచేస్తున్నామని జొమాటో పేర్కొనగా, స్థానిక నిబంధనలకు కట్టుబడి ఉన్నామని స్విగ్గీ వెల్లడించింది. కొన్ని రెస్టారెంట్ భాగస్వాములకు ప్రాధాన్యతనిస్తూ జొమాటో, స్విగ్గీ వ్యవహరిస్తున్నాయని, ఇది మార్కెట్‌లో పోటీ వాతావరణాన్ని దెబ్బతీస్తున్నదంటూ సీసీఐకి నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఫిర్యాదు చేసింది. దీనిపై 2022 ఏప్రిల్‌లో విచారణకు సీసీఐ ఆదేశించింది.



## తన్మయ్ శతకం.. హైదరాబాద్ 244/5



హైదరాబాద్, ఆట ప్రతినిధి: రంజీ ట్రోఫీ ఎలైట్ 2024లో భాగంగా గ్రూప్-బీలో ఆంధ్రాతో జరుగుతున్న మ్యాచ్‌లో తొలిరోజు హైదరాబాద్ ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (124 నాటౌట్) శతకంతో మెరిశాడు. నగరంలోని ఉప్పల్ రాజీవ్‌గాంధీ స్టేడియం వేదికగా బుధవారం మొదలైన మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న హైదరాబాద్.. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 5 వికెట్లు కోల్పోయి 244 పరుగులు చేసింది. హిమతేజ (36), అభిరాత్ (35) ఫర్వాలేదనిపించారు. తన్మయ్‌తో పాటు రాహుల్ రాధేశ్ (22 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు.


## ఆరుగురిపై సస్పెన్షన్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ)కు చెందిన ఆరుగురు క్రికెటర్లపై సస్పెన్షన్ వేటు పడింది. వయసు నిబంధనలను అతిక్రమిస్తూ టోర్నీల్లో ఆడినట్లు పోలీసుల విచారణలో తేలింది. పోలీసుల నివేదిక ఆధారంగా బీసీసీఐ ఆరుగురు ప్లేయర్లపై వేటు వేస్తూ బుధవారం నిర్ణయం తీసుకుంది. ఈనెల 4 నుంచి నవంబర్ 3, 2026 వరకు సస్పెన్షన్ కొనసాగనుంది. సస్పెన్షన్‌కు గురైన వారిలో సాయిచంద్ర, ప్రేమ్, అనుదీప్, దివేశ్, ఆదిత్య, చిరాగ్ ఉన్నారు.

## పాక్ ఆవల ఒక్క మ్యాచ్‌కూ ఒప్పుకోం

### పీసీబీ నిర్ణయానికి ప్రభుత్వం మద్దతు

### చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై నీలినీడలు



కరాచీ: వచ్చే ఏడాది తమ దేశంలో జరగాల్సి ఉన్న ప్రతిష్టాత్మక ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో ఎట్టి పరిస్థితుల్లోనూ హైబ్రిడ్ మోడల్‌ను ఆమోదించే ఆస్కారమే లేదన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) నిర్ణయానికి ఆ దేశ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఆతిథ్య హక్కులు తమ వద్దే ఉన్నందున పాక్ ఆవల ఒక్క మ్యాచ్‌నూ నిర్వహించబోమని పీసీబీ తెలిపింది. ఇదే విషయమై పీసీబీ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ.. 'చాంపియన్స్ ట్రోఫీ ఆడేందుకు ఇక్కడకు రాలేమన్న భారత్ నిర్ణయం గురించి ఐసీసీ మాకు సమాచారం అందించింది. కానీ మా ప్రభుత్వం నుంచి మాకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. మేం ఒక్క మ్యాచ్‌నూ పాక్ ఆవల నిర్వహించే ప్రసక్తే లేదు. చాంపియన్స్ ట్రోఫీ హక్కులు మా వద్దే ఉన్నాయి' అని తెలిపాడు.

## సింధు ముందంజ

కుమమొటొ: జపాన్ మాస్టర్స్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నీలో రెండోరోజు భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. మహిళల సింగిల్స్ విభాగంలో సింధు.. 21-12, 21-8తో బుసానన్ (థాయ్‌లాండ్)పై అలవోక విజయం సాధించింది. ఇక లక్ష్యసేన్.. 22-20, 17-21, 16-21తో లియోంగ్ జున్ హావొ(మలేషియా) చేతిలో పరాజయం పాలయ్యాడు. తొలి గేమ్ నెగ్గినా సేన్ తర్వాత ఆటపై పట్టు కోల్పోయాడు.



# తిలక్ ధమాకా..

### ● అజేయ సెంచరీతో విజృంభణ ● భారత్ 219/6
### ● పోరాడి ఓడిన దక్షిణాఫ్రికా ● సిరీస్‌లో 2-1తో ముందంజ

**భారత యువ క్రికెటర్ తిలక్‌వర్మ దుమ్మురేపాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో అజేయ సెంచరీతో కదంతొక్కాడు. ఫామ్‌లేమితో ఇన్ని రోజులు తడబడ్డ తిలక్..సఫారీల పనిపట్టాడు. సహచరులు విఫలమైన చోట తన విలువ చాటుకుంటూ ధనాధన్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. ప్రత్యర్థి బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ సెంచూరియన్‌లో తన టీ20 కెరీర్‌లో తొలి సెంచరీని ఖాతాలో వేసుకున్నాడు. తిలక్‌కు తోడు అభిషేక్‌శర్మ రాణింపుతో భారత్ తొలుత 219 పరుగులు చేసింది. ఆ తర్వాత లక్ష్యఛేదనలో సఫారీలు పోరాడి ఓడారు. దక్షిణాఫ్రికాను జాన్సెన్ ఒంటరిపోరాటం జట్టును గెలిపించలేకపోయింది. ఫలితంగా నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌లో టీమ్‌ఇండియా 2-1తో ఆధిక్యంలో నిలిచింది.**



సెంచూరియన్ : భారత్, దక్షిణాఫ్రికా మధ్య టీ20 పోరు రసవత్తరంగా సాగుతున్నది. బుధవారం ఆఖరి వరకు ఆసక్తికరంగా సాగిన మ్యాచ్‌లో సూర్యకుమార్ సేన 11 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై అద్భుత విజయం సాధించింది. తొలుత భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 219 పరుగులు చేసింది. తిలక్ వర్మ(56 బంతుల్లో 107 నాటౌట్, 8ఫోర్లు, 7సిక్స్‌లు) శతకానికి తోడు అభిషేక్ శర్మ (25 బంతుల్లో 50, 3 ఫోర్లు, 5 సిక్సర్లు) హాఫ్ సెంచరీతో మెరవడంతో టీమ్‌ఇండియా భారీ స్కోరు సాధించింది. వీరిద్దరు రెండో వికెట్‌కు 107 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. సిమిలేన్(2/34), మహారాజ్(2/36) రెండేసి వికెట్లు తీశారు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా 208/7 పరుగులు చేసింది. జాన్సెన్(17 బంతుల్లో 54, 4ఫోర్లు, 5సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీతో ఆకట్టుకున్నా..జట్టును గెలుపు తీరాలకు చేర్చలేకపోయాడు. అర్ష్‌దీప్‌సింగ్(3/37), చక్రవర్తి(2/54) రాణించారు. తిలక్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

**తిలక్, అభిషేక్ బాదుడు**

భారత ఇన్నింగ్స్‌లో అభిషేక్, తిలక్ ఆటే హైలైట్. గత మ్యాచ్‌లో మాదిరిగానే సంజూ శాంసన్.. మరోసారి మార్కో జాన్సెన్ తొలి ఓవర్ రెండో బంతికే క్లీన్ బౌల్డ్ అయ్యాడు. కానీ బ్యాటింగ్‌లో ప్రమోషన్ పొంది మూడో స్థానంలో వచ్చిన తిలక్.. ఎదుర్కొన్న రెండో బంతికి బౌండరీతో ఖాతా తెరవడమే గాక ఆ మరుసటి బంతిని బ్యాక్‌వర్డ్ పాయింట్ మీదుగా భారీ సిక్సర్‌గా మలిచాడు. గత 8 ఇన్నింగ్స్‌లలో కనీసం 20 పరుగుల మార్కును అందుకోలేకపోయిన అభిషేక్ ఈ మ్యాచ్‌లో మాత్రం నిలబడ్డాడు. కొయెట్జీ 2వ ఓవర్లో 4, 6, 4తో బాదుడుకు శ్రీకారం చుట్టాడు. మొదటి పవర్ ప్లే ముగిసేసరికే భారత్ స్కోరు 70/1గా నమోదైంది. కేశవ్ మహారాజ్ 9వ ఓవర్లో తొలి బంతినే లాంగాన్ మీదుగా సిక్స్ కొట్టిన అభిషేక్.. తర్వాత బంతికే సింగిల్ తీసి అర్ధ సెంచరీ పూర్తిచేసుకున్నాడు. కానీ అదే ఓవర్లో నాలుగో బంతిని ముందుకొచ్చి ఆడబోయి స్టంపౌట్ అవడంతో 107 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. అతడి స్థానంలో వచ్చిన సారథి సూర్యకుమార్ (1) మరోసారి నిరాశపరిచాడు. హార్దిక్ (18) మూడు ఫోర్లు కొట్టి జోరుమీద కనిపించినా మహారాజ్ 13వ ఓవర్లో ఎల్బీగా వెనుదిరిగాడు.

**సంక్షిప్త స్కోర్లు**

**భారత్:** 20 ఓవర్లలో 219/6 (తిలక్ 107 నాటౌట్, అభిషేక్ 50, సిమెలానె 2/34, మహారాజ్ 2/36)బీ

**దక్షిణాఫ్రికా:** 20 ఓవర్లలో 208/7(జాన్సెన్ 54, క్లాసెన్ 41, అర్ష్‌దీప్‌సింగ్ 3/37, చక్రవర్తి 2/54)

**వర్మ తొలి శతకం..**

హార్దిక్ ఔట్ అయ్యేటప్పటికే 32 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేసుకున్న తిలక్.. ఆ తర్వాత మరింత జోరుపెంచాడు. పరుగులు రాబట్టడంలో రింకూ సింగ్ (8) వెనుకబడ్డా వర్మ మాత్రం బాదుడు ఆపలేదు. మహారాజ్ 15వ ఓవర్లో 4,6,4 బాదిన అతడు కొయెట్జి వేసిన మరుసటి ఓవర్లో రెండు భారీ సిక్సర్లు, ఓ బౌండరీ సాయంతో 90కు చేరువగా వచ్చాడు. సిపమ్ల 19వ ఓవర్లో ఐదో బంతిని మిడాఫ్ మీదుగా బౌండరీకి తరలిచండంతో టీ20లలో అతడు తొలి శతకాన్ని సాధించాడు.

**జాన్సెన్ పోరాడినా:**

కొండంత లక్ష్యాన్ని ఛేదించేందుకు క్రీజులోకి వచ్చిన సఫారీలు ఆరంభంలోనే తడబడ్డారు. రెండు బౌండరీలు, ఓ సిక్సర్‌తో ఊపుమీదున్న రికెల్టన్ (20)ను అర్ష్‌దీప్ బౌల్డ్ చేశాడు. ఇక 13 బంతుల్లోనే 4 ఫోర్లు కొట్టిన మరో ఓపెనర్ హెండ్రిక్స్ (21)ను చక్రవర్తి మొదటి ఓవర్లో స్టంపౌట్ అయ్యాడు. కెప్టెన్ మార్క్మ్(29), స్టబ్స్(12) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దేందుకు ప్రయత్నించారు. కుదురుకుంటున్న తరుణంలో స్టబ్స్‌ను ఔట్ చేసి అక్షర్ పటేల్ దెబ్బ తీశాడు. ఆఖర్లో క్లాసెన్(41) బ్యాటు ఝులిపించాడు. ఇక గెలుపు తమదే అనుకుంటున్న తరుణంలో జాన్సెన్( 54) మెరుపులు మెరిపించాడు. పాండ్యా 19వ ఓవర్‌లో ఏకంగా 26 పరుగులు పిండుకున్నాడు. ఈ క్రమంలో 16 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్న జాన్సెన్‌ను అర్ష్‌దీప్ ఔట్ చేయడంతో భారత అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

**ఆటను ఆపిన పురుగులు**


సఫారీ ఇన్నింగ్స్ ఆరంభించిన కొద్దిసేపటికే స్టేడియాన్ని పురుగులు చుట్టుముట్టాయి. ఆటగాళ్లకు ఇబ్బంది కలిగించే అవకాశముండటంతో మ్యాచ్ నిర్వాహకులు కొద్దిసేపు ఆటను తాత్కాలికంగా నిలిపేశారు. సుమారు 20 నిమిషాల విరామం తర్వాత అంపైర్లు ఆటను పునరుద్ధరించారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

## ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు

### అధికారికంగా ప్రకటించిన చంద్రబాబునాయుడు



**తిరుమల, (క్రైమ్ మిర్రర్):** ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఖరారయ్యారు. ఈ నిర్ణయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. డిప్యూటీ స్పీకర్ పదవికి ఇవాళ నోటిఫికేషన్ విడుదల కానుంది. దీంతో బుధవారం ఆయన నామినేషన్ వేయనున్నట్లు తెలుస్తోంది. డిప్యూటీ స్పీకర్‌గా రఘురామ రాజు ఎంపిక లాంఛనప్రాయంగానే జరగనుంది. ప్రస్తుతం అసెంబ్లీలో ఎన్డీయే కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. వైసీపీకి కేవలం 11 మంది ఎమ్మెల్యే ఉండటం.. పైగా వారు శాసన సభకు దూరంగా ఉండటంతో ఏకగ్రీవంగానే రఘురామ ఎన్నిక కానున్నారు. బీజేపీలో రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన రఘురామ కృష్ణరాజు 2019 ఎన్నికల ముందు వైసీపీలో చేరారు. నరసాపురం నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. కానీ కొంతకాలానికే జగన్‌పై ఆయన విమర్శలు చేస్తూ రెబల్‌గా మారారు. ఈ క్రమంలో గత ఎన్నికల ముందు రఘురామ టీడీపీలో చేరారు. ఉండి నుంచి ఎమ్మెల్యేగా పోటీ గెలిచారు.

# ఇక ప్రాంతీయ భాషల్లోనూ వైద్యవిద్య

### దేశీయంగా మరో 75వేల మెడికల్ సీట్ల పెంపు

### పేదలకు ఆరోగ్యం చేరువ చేయాలన్న లక్ష్యం

### దర్భంగా ఎయిమ్స్ శంకుస్థాపనలో ప్రధాని మోడీ



**పాట్నా, (క్రైమ్ మిర్రర్):** త్వరలోనే హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య అందుబాటు లోకి వస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇందుకోసం ప్రయత్నాలు ప్రారంభించామని అన్నారు. దేశీయ భాషల్లో వైద్యవిద్య వల్ల సామాన్యులుకు అందుబాటులోకి రావడమే గాకుండా, వైద్య సేవల్లో నాణ్యత పెరుగుతుందని అన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను జోడించామని.. రాబోయే ఐదేళ్లలో మరో 75 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య విద్యార్థులకు ప్రధాని హామీ ఇచ్చారు. దేశంలో 1.5 లక్షలకు పైగా ఉన్న 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' బడుగు బలహీనవర్గాలకు మెరుగైన సేవలందిస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. దర్భంగా చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ప్రధాని మోదీ ఎయిమ్స్ దర్భంగాను ప్రారంభించారు. 1260 కోట్ల రూపాయలతో భాగల్‌పూర్ ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశారు. ఆరోగ్య రంగంలో ప్రధానంగా ఐదు అంశాలపై మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నిరుపేదలకు మంచి ఆరోగ్య సౌకర్యాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ప్రధాన మంత్రి అన్నారు. దర్భంగా ఎయిమ్స్ బీహార్ ఆరోగ్య రంగంలో భారీ మార్పు తీసుకువస్తుందని ఆయన అన్నారు.దేశప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడం, వారి జీవితాలను సులభతరం చేయడం మా ప్రధాన కర్తవ్యమని ప్రధాని మోదీ అన్నారు. దర్భంగా ఎయిమ్స్ నిర్మాణంతో మిథిలా, కోసి, తిర్హుట్ ప్రాంతాలతో పాటు, పశ్చిమ బెంగాల్, అనేక పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య సౌకర్యాలు ఉంటాయి. పొరుగు దేశం నేపాల్ నుండి వచ్చే రోగులు కూడా ఈ ఆసుపత్రిలో చికిత్స పొందగలరు.దేశంలో ఆరోగ్యానికి సంబంధించి మా ప్రభుత్వం సమగ్ర దృక్పథంతో పనిచేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. మా మొదటి దృష్టి వ్యాధి నివారణపై ఉంది. వ్యాధిని సక్రమంగా నిర్ధారించడంపై రెండో దృష్టి, ప్రజలకు ఉచితంగా, చౌకగా వైద్యం అందించడం, వారికి తక్కువ ధరకే మందులు అందజేయడం, వైద్యుల కొరతను అధిగమించడం, చిన్న పట్టణాల్లోనూ అత్యుత్తమ వైద్య సదుపాయాలు కల్పించడం నాల్గవ దృష్టి. దేశంలో ఐదవ దృష్టి ఆరోగ్య సేవల్లో సాంకేతికతను విస్తరించడం ముఖ్యమని అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం దేశంలోని పేదల జీవితాల్లో పెనుమార్పు తెస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఈ పథకం కింద దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది చికిత్స పొందారు. ఆయుష్మాన్ భారత్ పథకం లేకుంటే వీరిలో ఎక్కువ మంది ఆసుపత్రిలో చేరి ఉండేవారు కాదు. ఆయుష్మాన్ యోజన ద్వారా కోట్ల కుటుంబాలు దాదాపు రూ.1.25 లక్షల కోట్లు ఆదా చేశాయని అన్నారు. బిహార్ లోని దర్భంగాలో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దర్భంగాలో ఎయిమ్స్‌కు ప్రధాని శంకుస్థాపన చేసి, రూ.12,100 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆవిష్కరించారు. బిహార్‌లో నీతీశ్ కుమార్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రధాని ఈ సందర్భంగా కొనియాడారు. ఆటవిక రాజ్యంగా ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు కేవలం తప్పుడు వాగ్దానాలు మాత్రమే చేశాయని.. కానీ రాష్ట్రంలో నీతీశ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పరిస్థితి మెరుగుపడిందని పేర్కొన్నారు. ముందు ముందు రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అసెంబ్లీలో డీఎస్సీపై వివరాలు వెల్లడించిన మంత్రి లోకేశ్‌కుమార్

### ప్రశ్నోత్తరాల సమయంలో సమాధానం



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. ప్రశ్నోత్తరాల్లో భాగంగా డీఎస్సీపై సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. తెలుగుదేశం ఆవిర్భావం తరువాత 11 డీఎస్సీలు వేశారని.. లక్షా 50 వేల మంది ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారని తెలిపారు. ఇందులో 9 డీఎస్సీలు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వేసినవే అని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి సంతకం మెగా డీఎస్సీ వేశారని.. దానిలో భాగంగా టెట్ తరువాత డీఎస్సీ వెయాలని నిర్ణయించామన్నారు. డీఎస్సీకి త్వరలోనే నోటిఫికేషన్ 16 వేల పైచిలుకు పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించారు. నిరుద్యోగ యువత పోరాటం మూలంగానే 93 శాతం విజయాన్ని అందుకున్నామన్నారు. సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోలో తొలి హామీ 20 లక్షల ఉద్యోగాలు అని.. దానికి ఉన్న మంత్రి వర్గ ఉపసంఘంకు తనను ఛైర్మన్‌గా సీఎం చంద్రబాబు నాయుడు నియమించారని తెలిపారు. డీఎస్సీ పై గతంలో ఎన్ని కేసులు పడ్డాయో వాటిని స్టడీ చేయమని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

## విశాఖ మెట్రోల రైలుపై శుభవార్త

### త్వరలోనే ప్రాజెక్టును ప్రారంభిస్తున్న తెలిపిన మంత్రి నారాయణ



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** విశాఖ మెట్రోల రైలుపై మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ శుభవార్త చెప్పారు. త్వరలోనే మెట్రో రైలు ప్రాజెక్టును ప్రారభించనున్నట్లు అసెంబ్లీ సాక్షిగా మంత్రి తెలిపారు. బుధవారం ఉదయం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవగా.. స్పీకర్ ప్రశ్నోత్తరాలు చేపట్టారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో రైల్‌పై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఈ మేరకు సమాధానం ఇచ్చారు. 2018లో మెట్రోరైల్ టెండర్‌ల వరకూ వెళ్లిపోయిందని.. అయితే విశాఖపట్నం ఓ ప్యాలెస్ కట్టుకోవడానికే పరిమితం అయ్యారని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. కోల్‌కతాలో మొత్తం మెట్రోకు కేంద్రం నిధులు ఇచ్చిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు విభజన చట్టంలో ఉందని ఎమ్మెల్యే వెల్లడించారు. మెట్రోరైల్ ఫస్ట్ ఫేజ్‌లో మరో ఆరు కిలోమీటర్లు పెంచితే మరింత ఉపయోగం ఉంటుందని బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజు అభిప్రాయపడ్డారు.దీనిపై మంత్రి నారాయణ మాట్లాడుతూ.. విభజన చట్టం ప్రకారం ఫీజిబుల్ రిపోర్టు తయారు చేసి ఇవ్వమన్నారని.. 2015లో డీపీఆర్ తయారు చేసి ఇచ్చామని తెలిపారు. అప్పుడు మీడియం మెట్రో అన్నారని.. 2016లో పీపీపీ మాడల్‌లో చెప్పారన్నారు. న్యూ మెట్రో పాలసీ ప్రకారం ధరఖాస్తు చేయమని తరువాత చెప్పారని తెలిపారు. ఢిల్లీ మెట్రో అధికారులు విశాఖ, విజయవాడకు లైట్ మెట్రోను సిఫారసు చేశారన్నారు. గతంలో ఇచ్చిన టెండర్లను వైసీపీ ప్రభుత్వం 2019లో క్యాన్సిల్ చేసిందని అన్నారు. అప్పటి ప్రభుత్వానికి మెట్రో చేయాలనే ఉద్దేశమే లేదని విమర్శించారు. అయితే కేంద్రంతో మాట్లాడి కలకత్తా మోడల్‌లో మెట్రో ప్రాజెక్టును ముందుకు తీసుకువవెళతామని స్పష్టం చేశారు. విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్‌పై సమగ్ర రవాణా ప్రణాళికను (సీఎంపీ) సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ ప్రణాళికను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపించినట్లుచెప్పారు. కేంద్రం నుంచి అనుమతి రాగానే ప్రాజెక్ట్ పనులు ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వం విశాఖ, విజయవాడకు మెట్రో రైల్ రాకుండా కక్షపూరితంగా పక్కన పెట్టేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్టు వరకు పొడిగించాలనే సాకుతో డీపీఆర్‌ను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెట్రో ప్రాజెక్ట్‌పై స్వయంగా కేంద్రమంత్రిని కలిసినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు కూడా ప్రధాని మోడీకి లేఖ రాశారన్నారు. విశాఖపట్నంలో మొత్తం 76.90 కిలో మీటర్ల మేర రెండు ఫేజ్‌లలో నాలుగు కారిడార్లలో మెట్రో నిర్మాణం చేపడతామని అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రకటించారు.

## బాలికపై సర్పంచ్ అత్యాచారం

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏపీలోని కర్నూలు జిల్లాలో దారుణం జరిగింది. 8వ తరగతి చదువుతున్న బాలికపై గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్‌తోపాటు మరో ఇద్దరు అత్యాచారానికి ఒడిగట్టారు. జిల్లాలోని కోసిగి మండలం కడదొడ్డిలో ఇంట్లో నిద్రిస్తున్న బాలికపై సర్పంచ్ హుసేనితో పాటు మరో ఇద్దరు అత్యాచార యత్నం చేశారు. బాలిక, ఆమె తాత కేకలు వేయడంతో ఆ ముగ్గురు అక్కడి నుంచి పారిపోయారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు సర్పంచ్, మరో ఇద్దరు నిందితులపై పోక్సో కేసు నమోదు చేశారు. నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు వెల్లడించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని గ్రామస్థులు ఆందోళన నిర్వహించారు.

## అనుచిత పోస్టులు పెట్టిస్తున్న లోకేశ్‌పై చర్యలు తీసుకోరా..?

### వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** వైసీపీ నాయకులపై అనుచిత పోస్టులు పెట్టిస్తున్న మంత్రి లోకేష్‌పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ప్రశ్నించారు. గుంటూరు జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏడాది క్రితం టీడీపీ చేసిన ఫిర్యాదుపై ఇప్పుడు అరెస్టులు చేయడం దారుణమని అన్నారు. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ కుటుంబ సభ్యులపై , నాయకులపై అసభ్యకరంగా పోస్టులు పెట్టారని ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. మీకో న్యాయం. మాకో న్యాయమా అంటూ నిలదీశారు. తప్పుడు కేసులతో భయపెట్టాలని చూస్తున్నాయని, ఎప్పటికైనా తప్పుడుకేసులు కోర్టులో రుజువు కావని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పులు మీద తప్పుడు చేస్తున్నారని విమర్శించారు.

## మణిపూర్‌లో చల్లారని హింస

### మరోమారు కర్ఫ్యూ విధించిన అధికారులు

**ఇంఫాల్, (క్రైమ్ మిర్రర్):** మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగడం ఆందోళన కలిగించే అంశం. గత ఏడాదిగా మణిపూర్ ఆందోళనలు కొలిక్కి రావడం లేదు. ఈ క్రమంలో తాజా ఘటనల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించినట్లు అధికారులు తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని, భద్రతా అధికారులు తెలిపారు. మణిపూర్‌లోని జిరిబామ్ జిల్లాలో భద్రతా బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో 11 మంది సాయుధ గ్రూపు సభ్యులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన తర్వాత, ఇంఫాల్‌లోయలో పలు ప్రాంతాల్లో హింసాకాండ చెలరేగిందని, ఇరు వర్గాలకు చెందిన సాయుధ సమూహాలు ఎదురు కాల్పులకు పాల్పడ్డాయని పోలీసులు తెలిపారు. సోమవారం సాయంత్రం ఇంఫాల్ పశ్చిమ, ఇంఫాల్ తూర్పు జిల్లాల్లో వివిధ గ్రామాల నుండి హింసాత్మక ఘర్షణలు నమోదయ్యాయని పేర్కొన్నారు. దీంతో ఈ ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిషేధాజ్ఞలు విధించినట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది. అదే సమయంలో తప్పిపోయిన వ్యక్తుల జాడ కోసం ఆపరేషన్ ప్రారంభించినట్లు పేర్కొంది. ఎన్‌కౌంటర్‌లో మరణించినవారంతా కుకీ తెగకు చెందినవారని స్థానిక మీడియా వెల్లడించింది. కుకీల హత్యకు నిరసనగా కొండిపాంతాల్లోని ఆ తెగ మెజారిటీగా ఉండే ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 5.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు బంద్‌కు పిలుపునిచ్చింది.

## శ్రీవారి ఆలయంలో కైశిక ద్వాదశి వేడుకలు

**తిరుమల, (క్రైమ్ మిర్రర్):** కైశిక ద్వాదశి పర్వదినం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం కైశిక ద్వాదశి ఆస్థానం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా వేకువఝామున 4.30 నుంచి 5.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత ఉగ్రశ్రీనివాసమూర్తి ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారని వివరించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను బంగారువాకిలి చెంత వేంచేపు చేసి అర్చకులు పురాణ పఠనంతో కైశిక ద్వాదశి ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నజీయర్‌స్వామి, టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. శ్రీవారికి హుండీకి రూ. 3.81 కోట్లు ఆదాయంతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. స్వామివారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 23 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 20 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని వివరించారు. నిన్న స్వామివారిని 61,446 మంది దర్శించుకోగా 21,374 తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 3.81 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు తెలిపారు.

## అసభ్య పోస్టులు పెట్టిన వారిపై కేసులు పెడితే తప్పేముంది?

### పోలీసుల చర్యలను నిలువరిస్తూ ఎలాంటి బ్లాంకెట్ ఉత్తర్వులు ఇవ్వలేం

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెడుతున్నవారిపై పోలీసులు కేసులు పెడుతున్నారంటూ పిల్ వేయడంపై హైకోర్ట్ అభ్యంతరం తెలిపింది. సోషల్ మీడియా ఆక్టివిస్ట్‌లపై పోలీసులు మూకుమ్మడిగా కేసులు నమోదు చేయడంపై జర్నలిస్టు విజయబాబు వేసిన పిల్‌పై హైకోర్ట్‌లో బుధవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఈ కేసులకు సంబంధించి పిల్ వేయడంపై న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అసభ్యకర పోస్టులు పెట్టినవారిపై పోలీసులు కేసులు పెడితే తప్పేముందని న్యాయస్థానం ప్రశ్నించింది. ఒక దశలో న్యాయమూర్తులను కూడా అవమానపర్చేలా పోస్టులు పెట్టారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పోలీసుల చర్యలను నిలువరిస్తూ ఎలాంటి బ్లాంకెట్ ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టీకరించింది. పోలీసులు పెట్టిన కేసులపై అభ్యంతరం ఉంటే సంబంధిత వ్యక్తులు నేరుగా కోర్టును ఆశ్రయించవచ్చని వెల్లడించింది. అసభ్యకర పోస్టులు పెడుతున్న వారిపై పోలీసులు చట్టనిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తుంటే తాము ఎలా నిలువరించగలమని వ్యాఖ్యలు చేసింది. పిల్‌కు సంబంధించి తగిన ఉత్తర్వులు ఇస్తామని హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. ఇటీవల కాలంలో కొన్ని సోషల్ మీడియాల్లో కొంతమంది మహిళలను కూడా దూషిస్తూ పెట్టిన పోస్టులను హైకోర్టు ధర్మాసనం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. దీనికి ముందే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం మాత్రం జడ్జిలపై కూడా పోస్టులు పెట్టారని, ఇలా అసభ్యకరంగా పోస్టులు పెడితే తామెలా నిలువరించగలమని నిలదీసింది. అదేవిధంగా అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వారిని పోలీసులు చట్టం ప్రకారం తప్పనిసరిగా వారిపై కేసులు నమోదు చేస్తారని స్పష్టం చేసింది. ఈ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ హైకోర్టు బ్లాంకెట్ ఉత్తర్వులు ఇవ్వమని పునరుద్ఘాటించింది. ఈ విధంగా సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టడం క్షమార్హం కాదని హైకోర్టు స్పష్టం చేసింది. కాగా.. సోషల్ మీడియా ఆక్టివిస్ట్‌లపై పోలీసులు మూకుమ్మడిగా కేసులు నమోదు చేయడంపై జర్నలిస్టు విజయబాబు హైకోర్టులో పిల్ వేసిన విషయం తెలిసిందే. అయితే జగన్ జమానాలో విజయబాబు కీలక పదవులు నిర్వహించారు. అంతేకాదు గతంలో ఒక పత్రికకు ఎడిటర్‌గా కూడా విజయబాబు వ్యవహరించారు.

# 25 ఏళ్ల నాటి ఫోటో షేర్ చేసిన స్టార్ హీరోయిన్..

కళామతల్లిని నమ్మినవారిని ఎన్నటికీ చేయి విడువదు. ఇందుకు ఉదాహరణ నటి త్రిష. సుమారు 25 ఏళ్లుగా ఈ బ్యూటీ చెక్కు చెదరని అందాలతో కథానాయకిగా రాణిస్తున్నారు. మధ్యలో చిన్న ఆటుపోటులకు గురైనా త్రిష సినిమా కెరీర్ అధికంగా ఉన్నత స్థాయిలోనే కొనసాగుతోంది. తొలుత తమిళంలో నాయకిగా రాణించినా, ఆ తరువాత ఆమె క్రేజ్ తెలుగు, కన్నడం, మలయాళం, హిందీ భాషల వరకూ చేరింది. అలా ఈ ఐదు భాషల్లోనూ ప్రముఖ స్టార్స్‌తో జత కట్టి అగ్రకథానాయకిగా వెలిగి పోతున్నారు.





# మైలురాయిలాంటి సినిమా



దర్శకుడు ఈశ్వర్ కార్తీక్ ఈ కథని జంగిల్, రాబిట్, లయన్.. అంటూ చెప్పడం మొదలుపెట్టాడు. జంగిల్ బుక్ తీస్తున్నాడేమో నా వాయిస్ కోసం వచ్చాడని అనుకున్నా. తర్వాత అసలు కథ చెప్పాడు. స్టోరీ అదిరిపోయింది. ఇంత అద్భుతమైన కథ ఇచ్చిన ఈశ్వర్‌కి థ్యాంక్స్. చాలా క్లారిటీగా స్క్రిప్ట్ రాసుకున్నాడు. ఇందులో చాలా కొత్తగా కనిపిస్తా. నా కెరీర్‌కి ఇది మైలురాయిలా నిలిచే సినిమా.' అని హీరో సత్యదేవ్ నమ్మకం వెలిబుచ్చారు. సత్యదేవ్, కన్నడ నటుడు డాలీ ధనుంజయ్ లీడ్ రోల్స్ చేసిన సినిమా 'జీబ్రా'. ఈశ్వర్ కార్తీక్ దర్శకుడు. ఎస్.రెడ్డి, ఎస్.పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మాతలు. అక్టోబర్ 31న సినిమా విడుదల కానుంది. సోమవారం హీరో నాని ఈ సినిమా టీజర్‌ని ఆన్‌లైన్‌లో లాంచ్ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సత్యదేవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన మంచు మనోజ్ చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. దర్శకుడు ఈశ్వర్ అంకితభావంతో చేసిన సినిమా ఇదని, ఆడియన్స్ మంచి సినిమా చూడబోతున్నారని నటుడు డాలీ ధనుంజయ చెప్పారు.

## దిష్టి తగులుతుందని చెప్పలేదు

గత ఏడాది జూన్‌లో తన ప్రియుడు జహీర్ ఇక్బాల్‌ని పెళ్లాడి వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టింది బాలీవుడ్ అందాలభామ సోనాక్షి సిన్హా. తన తాజా ఇంటర్వ్యూలో తన ప్రేమ, పెళ్లి, వైవాహిక జీవితం గురించి ఆసక్తికరంగా మాట్లాడింది సోనాక్షి. 'పెళ్లికి ముందు ఏడేండ్లు మేం డేటింగ్‌లో ఉన్నాం. కానీ ప్రపంచానికి తెలీదు. మా బంధం మా వ్యక్తిగతం. ప్రపంచానికి తెలియజేయాల్సిన అవసరం లేదని భావించాం. చెబితే ఏదిపడితే అది రాసేస్తారు. పైగా దిష్టి తగిలే అవకాశం ఉంది. అందుకే చెప్పలేదు. ఏడేండ్ల తర్వాత ఇద్దరం కలిసి పెళ్లి నిర్ణయం తీసుకున్నాం. పెళ్లి జీవితంలో మరపురాని ఘట్టం. అందుకే గుర్తుండిపోయేలా చేసుకోవాలనుకున్నాం. ముందు పెద్దల అంగీకారం తీసుకున్నాం. ఆత్మీయులు, మమ్మల్ని ప్రేమించేవాళ్ల సమక్షంలో సింపుల్‌గా సెలబ్రేట్ చేశాం. మా పెళ్లిలో హాజరైన అందరూ మమ్మల్ని ప్రేమించేవారే కావడం విశేషం. వారందరి దీవెనల వల్లే ఇప్పుడు భార్యాభర్తలుగా ప్రతి క్షణాన్నీ ఎంజాయ్ చేస్తున్నాం' అంటూ చెప్పుకొచ్చింది సోనాక్షి.

# వెయ్యి మందితో పాట



నాగచైతన్య హీరోగా నటిస్తున్న పాన్ ఇండియన్ సినిమా 'తండేల్' కోసం వెయ్యిమందితో ఓ పాటని చిత్రీకరించారు మేకర్స్. చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రంలో సాయి పల్లవి హీరోయిన్. అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ పతాకంపై 'బన్నీ' వాసు నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో శివరాత్రి నేపథ్యంలో వచ్చే ఓ పాటని వెయ్యి మంది జూనియర్ ఆర్టిస్టులు, డ్యాన్సర్స్‌పై చిత్రీకరించినట్లు చిత్రయూనిట్ పేర్కొని, ఆ పాటకు సంబంధించిన లుక్‌ని విడుదల చేసింది. "ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా డి.మత్స్యలేశం గ్రామంలో జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందుతోన్న చిత్రం 'తండేల్'. ఇద్దరు ప్రేమికుల జీవితాల్లో జరిగిన సంఘటనలు, భావోద్వేగాలు చాలా గ్రిప్పింగ్‌గా ఫిక్షనల్ స్టోరీ కంటే థ్రిల్లింగ్‌గా ఉండబోతున్నాయి. శైవ క్షేత్రం దక్షిణ కాశీగా పేరుగాంచిన పురాతన శివాలయం శ్రీకాకుళంలోని శ్రీ ముఖలింగం. అక్కడ జరిగే మహాశివరాత్రి ఉత్సవాల స్ఫూర్తితో ఈ పాటను చిత్రీకరించాం. దేవిశ్రీ ప్రసాద్ చక్కగా కంపోజ్ చేయగా, శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు" అని చిత్రబృందం పేర్కొంది.

## అలా అయితే ఐటమ్‌సాంగ్‌కి రెడీ: అనన్య పాండే

ఒకప్పుడు ఐటెంమ్ సాంగ్స్ అంటే.. వాటికోసం ప్రత్యేకంగా నర్తకీమణులుండేవారు. జయమాలిని, సిల్క్‌స్మిత, అనూరాధ.. ఇలా అనమాట. ఇప్పుడు ఆ బాధ్యతను కూడా స్టార్ హీరోయిన్లే మోసేస్తున్నారు. ఒక సినిమాలో హీరోయిన్‌గా చేస్తే ఎంత పారితోషికం ముడుతుందో.. ఒక్క పాటకు అంత పారితోషికం ఇస్తామంటే ఎవరు కాదంటారు చెప్పండి? ఐశ్వర్యరాయ్ దగ్గర్నుంచి శ్రియ, సమంత, కాజల్, తమన్నా రీసెంట్‌గా త్రిష.. ఇలా చాలామంది స్టార్ హీరోయిన్లు ఐటమ్ సాంగ్స్‌లో మెరిసన వారే.

ఇప్పుడు ఈ లిస్ట్‌లో చేరడానికి బాలీవుడ్ భామ అనన్య పాండే కూడా సుముఖత వ్యక్తం చేస్తున్నది. ఇటీవల ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'ఐటమ్ సాంగ్స్‌లో చేయడానికి నాకెలాంటి అభ్యంతరం లేదు. కాకపోతే కథకు సంబంధం లేకుండా, కథ డిమాండ్ చేయకపోయినా కొందరు అనవసరంగా ఐటమ్ సాంగ్స్ పెడుతుంటారు. అలాంటి పాటల్లో నర్తించను, నటించను. నేను ఐటమ్ సాంగ్ చేస్తే అది కథలో ఉండాలి. కథ ఆ పాటను డిమాండ్ చేయాలి. అలాంటి పాట వస్తే తప్పకుండా ఐటమ్ సాంగ్ చేస్తా.' అని తెలిపింది అనన్య పాండే.



# నీలాంటివాడ్నే..!

"కళ్లజోడు తీస్తే నీలాంటివాడ్నే.. షర్ట్‌పైకి పెడితే నీలాంటివాడ్నే... టక్కు టై తీస్తే నీలాంటివాడ్నే...' అంటూ మొదలవుతుంది 'గేమ్ చేంజర్' సినిమాలోని 'రా మచ్చా మచ్చా' సాంగ్. హీరో రామ్‌చరణ్, దర్శకుడు శంకర్ కాంబినేషన్ లో రూపొందిన చిత్రం 'గేమ్‌చేంజర్'. కియారా అద్వానీ హీరోయిన్ . అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, 'దిల్' రాజు ప్రొడక్షన్స్లు 'దిల్' రాజు, శిరీష్ నిర్మించిన ఈ చిత్రం ఈ క్రిస్మస్‌కి విడుదల కానుంది. తమన్ సంగీతం అందించిన ఈ సినిమాలోని 'రా మచ్చా మచ్చా..' పాట లిరికల్ వీడియోను సోమవారం సెయింట్ మార్టిన్స్ కాలేజ్‌లో విద్యార్థుల సమక్షంలో రిలీజ్ చేశారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ఈ పాటను అజీజ్ పాడగా, తెలుగు వెర్షన్ కు అనంత శ్రీరామ్, తమిళంలో వివేక్, హిందీలో కుమార్ లిరిక్స్ రాశారు. గణేష్ ఆచార్య కొరియోగ్రఫీ అందించారు. 'రా మచ్చా మచ్చా..' పాట విడుదల కార్యక్రమంలో 'దిల్' రాజు, శంకర్, నటులు శ్రీకాంత్, ఎస్‌జే సూర్య, తమన్, అనంత శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. "ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక, వెస్ట్ బెంగాల్, జార?ండ్ రాష్ట్రాలకు చెందిన జానపద కళాకారులు ఈ పాటలో భాగమయ్యారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Sreenu and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.